
సమాజమే దేవాలయం... ప్రజలే దేవుళ్ళు



# చైతన్యరథం

e-paper



సంకలనం : తెలుగుదేశం పార్టీ | 08 అక్టోబర్ 2022 శనివారం - అమరావతి | సంపుటి : 1 | సంచిక : 233


మహారాజా ప్రభుత్వాసుపత్రి పేరుమార్పు..

ఉత్తరాంధ్ర మనోభావాలను

## దెబ్బతీయడమే!

టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేష్



4

## ఆర్థిక సంక్షోభంలో రాష్ట్రం

- ప్రజల దృష్టి మరల్చడానికే పేర్ల మార్పు
- టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు వర్ల రామయ్య

6




మార్క్ ఫెడ్‌లో

## అవినీతి వాస్తవమే!

- పంటల కొనుగోళ్లలో భారీ అవకతవకలు
- ముఖ్యమంత్రి సలహాదారు అంబటి కృష్ణారెడ్డి



4



జగన్ రెడ్డీ... మీ నిర్వాకంతో సామాన్యుడి

# బతుకు నరకం... భవిత దుర్భరం!

- గుంతలరోడ్డులో పడి పసిబిడ్డ బలి!
- వైద్యానికి డబ్బుల్లేక అంపశయ్యపై కాంటాక్టర్!
- వారంరోజులైనా రిటైర్డ్ ఉద్యోగులకు పెన్షన్ లేదు
- వేలకోట్ల పన్నులు... లక్షల కోట్ల అప్పులు ఏమయ్యాయి?
- మహారాజా ఆసుపత్రి పేరు మార్పు తుగ్లక్ చర్య కాదా?
- ప్రజావ్యతిరేక నిర్ణయాలపై తలవంచాల్సిందేనన్న చంద్రబాబు

## ఇదీ నేడు మన రాష్ట్రం!


అయినా పింఛను పడదేం?

రాష్ట్రాదాయం గాడిన పడింది

నాన్న ఆసుపత్రిలో ఉన్నారు..

బిల్లులు ఇచ్చి ఆదుకోండి

గుంతల రోడ్డు ప్రాణం తీసింది..

పసికందు మృతి.. తీవ్రంగా గాయపడిన తండ్రి..

4

రాజధాని పేరుతో...

# ఉత్తరాంధ్ర భూముల స్వాహా!

- దోపిడీలు, లూటీలతో రాష్ట్రం సర్వనాశనం
- ఇదే జగన్‌రెడ్డి చేసిన అభివృద్ధి వికేంద్రీకరణ
- ఎస్సీ, ఎస్టీ, బీసీ సబ్ ప్లాన్ నిధుల దారిమళ్లింపు
- అమరావతి రైతులను అడ్డుకోవడానికి ఉత్తరాంధ్ర జగన్ జాగీరుకాదు
- టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు బొండా ఉమామహేశ్వరరావు

7



# మహాపురుషుడి మైలురాళ్లు




## రైతులకు వరం - సింగల్ విండో విధానం

1987కు ముందు రైతులకు 218 ప్రాథమిక వ్యవసాయ
అభివృద్ధి బ్యాంకుల ద్వారా అందిస్తున్న దీర్ఘకాలిక రుణాలను,
4,610 సహకార పరపతి సంఘాలలో
పంట రుణాలతో పాటు దీర్ఘకాలిక వ్యవసాయ రుణాలు
ఒకే చోట అందించే విధానాన్ని
రైతులకు అందుబాటులోకి తీసుకొచ్చిన
"రైతు బాంధవుడు" అన్న ఎన్.టి.ఆర్.

- టి.డి జనార్ధన్

## మన చంద్రన్న


అభివృద్ధి, సంక్షేమ విజనరీ



## ఆఫ్రో ఏషియన్ గేమ్స్

96 దేశాలకు ఆతిథ్యమిస్తూ
2003లో ఆఫ్రో ఏషియన్
గేమ్స్ తొలిసారి
ఆంధ్రప్రదేశ్‌లో ఘనంగా
నిర్వహించారు
మన చంద్రన్న

- టి.డి. జనార్ధన్



"పేదలకు పట్టెడన్నం
పెట్టగలిగిన నాడే దేశానికి
నిజమైన స్వాతంత్ర్యం"
#100YearsOfNTR #NTRLivesOn


బీసీ డిక్లరేషన్ హామీలు
ఏమయ్యాయి జగన్‌రెడ్డి?
తేది : 17-02-2019
స్థలం : పశ్చిమగోదావరి జిల్లా, ఏలూరు
హామీ : మత్స్యకార్మికులకు
రూ.10 లక్షలు ఎక్స్‌గ్రేషియా
109
98% హామీల అమలు అంటే ఇదేనా?
బీసీ గర్జన
నేడు
హామీ
అమలు కాలేదు...
మత్స్యకారులను
ముంచేశారు
మాట తప్పి బీసీల బ్యాక్ బోన్ విరిచిన జగన్‌రెడ్డి

## జగన్ రెడ్డీ... మీ నిర్వాకంతో

# సామాన్యుడి బతుకు నరకం... భవిత దుర్భరం!

- గుంతలరోడ్డులో పడి పసిబిడ్డ బలి!
- వైద్యానికి డబ్బుల్లేక అంపశయ్యపై కాంట్రాక్టర్!
- వారంరోజులైనా రిటైర్డ్ ఉద్యోగులకు పెన్షన్ లేదు
- వేలకోట్ల పన్నులు... లక్షల కోట్ల అప్పులు ఏమమయ్యాయి?
- మహారాజా ఆసుపత్రి పేరు మార్పు తుగ్లక్ చర్య కాదా?
- ప్రజావ్యతిరేక నిర్ణయాలపై తలవంచాల్సిందేన్న చంద్రబాబు



అమరావతి (చైతన్యరథం), అక్టోబర్ 7: ప్రభుత్వ వైఫల్యాలు సామాన్యుడి జీవితాలను ఎలా ఛిద్రం చేస్తున్నాయో చెప్పడానికి తాజా ఘటనలే నిదర్శనమని తెలుగుదేశంపార్టీ అధినేత చంద్రబాబునాయుడు పేర్కొన్నారు.

కాకినాడ జిల్లా జె.తిమ్మాపురంలో ఆసు పత్రికి వెళ్తున్న పసిబిడ్డ గుంతలరోడ్డులో పడి ప్రాణా లు కోల్పోయిన ఘటనతో పలు వార్తా కథనాలను ప్రస్తావిస్తూ చంద్రబాబునాయుడు శుక్రవారం ట్వీట్ చేశారు. ప్రజలను బాదేస్తున్న వేలకోట్ల పన్నులు... లక్షల కోట్ల అప్పులు ఏమవుతున్నాయి? ప్రభుత్వం ప్రజలకు సమాధానం చెప్పాల్సిందేనని అన్నారు. ప్రభుత్వ కాంట్రాక్ట్ బిల్లులు మంజూరు కాక... క్యాన్సర్ బాధితుడైన తండ్రి వైద్యానికి డబ్బులు లేక వేదన పడుతున్న లేపాక్షి మండలం వెంకటశివప్ప ఘటనను చంద్రబాబు ప్రస్తావించారు. రాష్ట్ర ఆదాయం గాడిన పడింది అన్న సిఎం సమీక్ష వార్తను వారం రోజులు అయినా రిటైర్డ్ ఉద్యోగులకు పెన్షన్ పడని అంశాన్ని కూడా కలిపి చంద్రబాబు ట్వీట్ చేశారు.

**ఆసుపత్రి పేరుమార్పు తుగ్లక్ చర్య!**

విజయనగరం మహారాజా ఆసుపత్రి పేరు మార్పు మరో తుగ్లక్ చర్య అని టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు పేర్కొన్నారు. ఈ మేరకు ఆయన ట్విట్టర్‌లో స్పందిస్తూ హెల్త్ యూనివర్సిటీకి ఎన్టీఆర్ పేరు తొలగించి ప్రభుత్వం తీవ్ర విమర్శల పాలయ్యింది. నాడు మాన్సాస్ ట్రస్ట్, సింహాచలం దేవస్థానం చైర్మన్ పోస్టుల నుంచి అశోక్ గజపతిని ఇలాగే తప్పించి కోర్టుతో చీవాట్లు తిన్నారు. అయినా మీ వైఖరిలో మార్పు రాలేదు. ప్రజాభీష్టానికి వ్యతిరేకంగా తీసుకుంటున్న నిర్ణయాలపై సీఎం జగన్ వెనక్కి తగ్గాల్సిందేనని చంద్రబాబునాయుడు పేర్కొన్నారు.

---

## మార్క్ ఫెడ్‌లో అవినీతి వాస్తవమే!

- పంటల కొనుగోళ్లలో భారీ అవకతవకలు
- గోనెసంచుల పంపిణీలోనూ కోట్లు దండుకున్నారు
- ముఖ్యమంత్రి సలహాదారు అంబటి కృష్ణారెడ్డి



కడప (చైతన్య రథం), అక్టోబర్ 7: మార్క్ ఫెడ్ వేదికగా జరిగిన అవినీతిపై టీవీ5 ప్రసారం చేసిన కథనం వాస్తవమేనని సీఎం వ్యవసాయ సలహాదారు అంబటి కృష్ణారెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. కడపలో ఆయన మీడియాతో మాట్లాడుతూ... శనగలు, పసుపు, వరిపంట కొనుగోళ్లలో భారీగా అవినీతి జరిగిన మాట వాస్తవమేనని అంగీకరిం చారు. క్వింటాళ్ల చొప్పున కమీషన్లు, గోనె సంచుల పంపిణీలో నాయకులు కోట్లు దండుకుని రైతులకు అన్యాయం చేశారని దుయ్యబట్టారు. మార్క్ ఫెడ్ కొనుగోళ్లలో హమాలీల కూలీడబ్బునూ కాజేశారని తెలిపారు. మార్క్ ఫెడ్ అవినీతిపై సీఐడీకి ఫిర్యాదు చేస్తానని అంబటి కృష్ణారెడ్డి పేర్కొన్నారు.

---

### మహారాజా ప్రభుత్వాసుపత్రి పేరుమార్పు..

## ఉత్తరాంధ్ర మనోభావాలను దెబ్బతీయడమే!

### టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేష్

అమరావతి (చైతన్యరథం), అక్టోబర్ 7: జగన్ రెడ్డి పేర్ల మార్పు పిచ్చి పరాకాష్టకు చేరిందని తెలుగుదేశంపార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ దుయ్యబట్టారు. విజయనగరం మహారాజా ప్రభుత్వాసుపత్రి పేరు మార్పుపై లోకేష్ స్పందిస్తూ మహనీయులను అవమానించి రాక్షసానందం పొందుతున్నారు.

ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ పేరు మార్చి పెద్ద తప్పు చేసారు. నేడు విజయనగరంలో ఉన్న మహారాజ ప్రభుత్వా సుపత్రి పేరు మార్చి ఉత్తరాంధ్ర ప్రజల మనోభావాలను దెబ్బతీశారు. నగరం నడి బొడ్డున విలువైన భూమిని ఆసుపత్రి కోసం ఇచ్చింది మహారాజ కుటుంబం. కేంద్ర మంత్రిగా నిధులు కేటాయించి అత్యా ధునిక వసతులతో అభివృద్ధి చేసింది అశోక్ గజపతి రాజు. రాత్రికి రాత్రి మహారాజ పేరుని తొలగించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాను. ప్రభుత్వం వెంటనే ఈ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలి. ఆసుపత్రికి మహారాజ పేరు కొనసాగించాలని లోకేష్ డిమాండ్ చేశారు.






## జోరువానలోనూ ఉత్సాహంగా సాగిన

# మహాపాదయాత్ర

### మాజీ ఎంపి సీతారామలక్ష్మి, ఎమ్మెల్యే శివరామరాజు సంఘీభావం



ఉండి (చైతన్యరథం), అక్టోబర్ 7: అమరావతిని ఏకైక రాజధానిగా ప్రకటించాలని కోరుతూ ఉండి నియోజకవర్గం చిన్నఅమిరం నుంచి 26వరోజు మహా పాదయాత్ర ఉత్సాహంగా ముందుకు సాగింది. శుక్రవారం ఉదయం 8గంటలకు పాదయాత్రను ప్రారంభించిన రైతులు విస్సాకోడేరులో భోజన విరామం తీసుకున్నారు. అనంతరం భీమవరం సమీపంలోని వీరవాసరం వరకు 15కిలోమీటర్ల మేర పాదయాత్ర సాగింది. జోరువానలో మొక్కవోని ధైర్యంతో వేలాది ప్రజలు వెంట నడుస్తుండగా పాదయాత్ర ముందుకు సాగింది. దారిపొడవునా వర్షపునీటితో నిండిన గోతుల్లోనుంచే రైతుల పాదయాత్ర కొనసాగించారు. రాజధాని రైతుల పాదయాత్రకు సంఘీభావం తెలిపిన వారిలో ఉండి ఎమ్మెల్యే శివరామరాజు, మాజీ రాజ్యసభ సభ్యురాలు, పశ్చిమగోదావరి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షురాలు తోట సీతారామలక్ష్మి, భీమవరం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మెంటే పార్థసారథి, కోళ్ల నాగేశ్వరరావు, తెదేపా రాష్ట్ర కార్యదర్శి తెదేపా రాష్ట్ర కార్యదర్శి, భీమవరం నియోజకవర్గ పరిశీలకులు దాసరి ఆంజనేయులు తదితరులు ఉన్నారు.



### జోరువర్షంలోనూ వేలాదిమంది తరలివచ్చారు!

జోరువర్షంలోనూ వేలాదిమంది పశ్చిమగోదావరి జిల్లా ప్రజలు తరలివచ్చి తమ పాదయాత్రకు మద్దతు తెలిపారని అమరావతి జెఎసి కార్యదర్శి గద్దే తిరుపతిరావు పేర్కొన్నారు. వీరవాసరంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ... 26వ రోజు పాదయాత్ర చిన అమిరం మీదుగా వీరవాసరం చేరుకుంది... మధ్యాహ్నం వరకు విపరీతమైన వర్షం కురిసింది... అయినా వర్షాన్ని కూడా లెక్కచేయకుండా ప్రజలు వేలాదిగా తరలివచ్చారని అన్నారు. రెడ్డి రామారావు అనే వ్యక్తి 3 టిక్కీల బియ్యం ఇచ్చారు... రోజూవారీ కూలీలు సైతం తమ కూలి డబ్బులను మాకు విరాళంగా ఇస్తున్నారు... వారు తమపై చూపుతున్న అభిమానం మరువలేనిదన్నారు. అల్లూరి సీతారామరాజు విగ్రహం వద్ద రైతులు అందరం కలిసి నివాళి అర్పించామని తెలిపారు. నేటిపాలకులకు విశాఖలోని భూముల మీద కన్నుపడింది... గత మూడున్నరేళ్లుగా ఉత్తరాంధ్ర ప్రజలకు వీళ్ళు ఎంచేసారో చెప్పగలరా అని ప్రశ్నించారు. అన్ని పార్టీల నాయకులు మాకు భీమవరం పట్టణంలో స్వాగతం పలికారని అన్నారు. మాయమాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్ ప్రాంతాల మధ్య విభేదాలు సృష్టిస్తున్నారు... ప్రభుత్వం చెప్పే అబద్ధాలను ప్రజలు అర్థం చేసుకోవాలని అన్నారు.

### మా భోజనంపై కూడా ఆరా తీస్తున్నారు!

పాదయాత్రలో మేం ఏం వండుతున్నాం, ఏం తింటున్నాం, ఎంత విరాళాలు ఇస్తున్నారనే అంశాలపై కూడా ఇంటెలిజెన్స్ వాళ్ళు ఆరా తీస్తున్నారని అమరావతి మహిళా జెఎసి నేత రాయపాటి శైలజ ఆగ్రహం వ్యక్తంచేశారు. అభివృద్ధి చేతకాక... పాదయాత్రపై విమర్శలు చేస్తున్నారని, ప్రతి ఒక్కరూ తిరగబడే రోజు త్వరలోనే వస్తుందని అన్నారు. మమ్మల్ని విమర్శించే వారి ఇంటి ముందు నుంచే మా యాత్ర సాగుతుంది... ఇప్పటికైనా పరిపాలనపై దృష్టి సారించాలని కోరారు. బుద్ధి మార్చుకుంటే... ప్రజలు ఛీ కొట్టకుండా ఉంటారు.. మంత్రులు వాళ్ళ శాఖలపై దృష్టి పెట్టడం మర్చిపోయి మా యాత్ర గురించి మాట్లాడుతున్నారని దుయ్యబట్టారు.

### నేటి పాదయాత్ర సాగేదిలా!

అమరావతి రైతుల మహా పాదయాత్ర శనివారం ఉదయం 8.30గంటలకు వీరవాసరం నుంచి ప్రారంభవుతుంది.

పొలపల్లి వైజంక్షన్ వద్ద భోజన విరామం తీసుకుంటారు. ఆ తర్వాత పాలకొల్లు వరకు యాత్ర మొత్తం 14కిలోమీటర్ల మేర పాదయాత్ర కొనసాగుతుంది.



# ఆర్థిక సంక్షోభంలో రాష్ట్రం

**ప్రజల దృష్టి మరల్చడానికి పేర్ల మార్పు**

**టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు వర్ల రామయ్య**

అమరావతి, అక్టోబరు 7 (చైతన్యరథం): ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి పరిపాలనలో ఆంధ్రప్రదేశ్ ఆర్థిక సంక్షోభంలో చిక్కుకుందని టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు వర్ల రామయ్య ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వ ఉద్యోగులకు జీతాలు ఇచ్చే పరిస్థితి ప్రభుత్వం వద్ద లేదని శుక్రవారం ఆయన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పండగ రోజున కూడా ఉద్యోగులు, ఉపాధ్యాయులను ప్రభుత్వం పస్తులు పెట్టిందన్నారు. సామాజిక పెన్షన్లు కూడా నేటికి 50 శాతం మాత్రమే పంపిణీ చేసినట్లు తెలిపారు. వై.ఎస్.ఆర్.ఆసరా డబ్బులు కూడా మహిళల ఖాతాలోకి 30శాతం మాత్రమే జమయ్యాయన్నారు.

జగన్‌రెడ్డి నొక్కిన బటన్లు డబ్బులు లేని ఉత్తుత్తి బటన్లు మాత్రమేనని పేర్కొన్నారు. జగన్‌రెడ్డి పాలనలో



ఆర్థిక సంక్షోభం రావడం ప్రజలందరూ గమనిస్తూనే ఉన్నారన్నారు. ప్రభుత్వం అడ్డగోలుగా నిత్యావసరాల పై రేట్లు పెంచి దోచుకుంటుందనే వాస్తవాలు ప్రజలకు పూర్తిగా అర్థమైనట్లు తెలిపారు. వీటి నుండి ప్రజల దృష్టి మరల్చేందుకే జగన్‌రెడ్డి ఇటీవల టీడీపీ వ్యవస్థాపక అధ్యక్షులు నందమూరి తారకరామారావు పేరును ఎన్టీఆర్ హెల్త్ యూనివర్శిటీకి తొలగించారని, తాజాగా విజయనగరంలో ఆస్పత్రులకు పెట్టిన మహారాజు పేర్లను జగన్‌రెడ్డి మార్చినట్లు పేర్కొన్నారు. ముఖ్యమంత్రి తన అసమర్థ తను, చేతగానితనాన్ని కప్పిపుచుకునేందుకే మహనీ యుల పేర్లపై దాడి చేసి వర్గ, ప్రాంత వైషమ్యాలు సృష్టించేందుకు కుట్రపూరి తంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. అమరావతి రైతుల పాదయాత్ర ఉత్తరాంధ్రను తాకనున్న నేపథ్యంలో ప్రజలు దానివైపు వెళ్లకుండా అడ్డుకునేందుకు జగన్ రెడ్డి పన్నిన కుట్రలో భాగమే మహారాజు పేరు తొలగించడమన్నారు. దీన్ని టీడీపీ తీవ్రంగా వ్యతి రేకిస్తున్నట్లు తెలిపారు. అభివృద్ధి వికేంద్రీకరణ అంటే మహనీయుల పేర్లు తొలగించి విద్వేషాలు రెచ్చగొట్ట డమేనా జగన్‌రెడ్డి అని ప్రశ్నించారు. వీటన్నిటికీ సమాధానం చెప్పాలని వర్ల రామయ్య డిమాండ్ చేశారు.

## దళితులను ఇళ్లస్థలాల్లోకి రానీయకుండా అడ్డుకున్న అధికారులు

**ఆందోళనకారులపై ఎస్ఐ దౌర్జన్యం... ఎమ్మార్వో వాహనం ఎదుట బైఠాయింపు**

రాప్తాడు (చైతన్యరథం), అక్టోబర్ 7: రాప్తాడు నియోజక వర్గం ఆత్మకూరు మండలం బి.యాలేరు గ్రామ దళితులకు గత ప్రభుత్వం కేటాయించిన ఇళ్లస్థలాల్లో బండలు నాటుతుండగా ఆత్మకూరు ఎస్ఐ, ఎమ్మార్వో అడ్డుకున్నారు. దీంతో స్థానిక దళితులు తహసీల్దార్ వాహనం ఎదుట బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. రాప్తాడు నియోజకవర్గం ఆత్మకూరు మండలం బి.యాలేరు గ్రామానికి చెందిన 246మంది దళితులకు 2016-17 సంవత్సరంలో టిడిపి ప్రభుత్వ హయాంలో మాజీ మంత్రి పరిటాల సునీతమ్మ ఇళ్ల పట్టాలు పంపిణీ చేశారు. 2019లో వైసిపి ప్రభుత్వం వచ్చాక ఎలాంటి నోటీస్ ఇవ్వకుండా ఇంటి పట్టాలు రద్దు చేశాం, వాటి జోలికెళ్తే కేసులు పెడుతామంటూ ఎమ్మార్వో, ఎస్ఐ తరచూ బెదిరింపులకు దిగుతున్నారు. దళితులకు ఇచ్చిన ఇంటిస్థలాల్లో ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాశరెడ్డి అక్రమంగా సచివాలయాన్ని కూడా నిర్మించారు. దళితులకు ఇచ్చిన ఇంటి పట్టాలు రద్దు చేసి తమ అనుయాయులైన అగ్రకులాల వారికి పట్టాలు ఇవ్వడానికి ఎమ్మెల్యే రంగం సిద్ధంచేశారు. శుక్రవారం తమ పట్టాలు తమకు కావాలని దళితులు బండలు నాటుతుండగా ఆత్మకూరు ఎస్ఐ అడ్డుకున్నారు. పోలీసులను అడ్డుపెట్టుకొని తమపై కేసులు పెడతామంటూ తరచూ బెదిరింపులకు పాల్పడుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నిసార్లు విన్నవించుకున్నా పట్టించుకోని ఎమ్మార్వో ఇపుడు వచ్చిపై అధికారుల దృష్టికి తీసుకెళ్తామని అంటున్నారని,ఆయన మాటపై తమకు నమ్మకం లేదని అన్నారు. దళితులకు న్యాయం చేసేందుకు తాను బాధ్యత తీసుకుంటానని, న్యాయం చేస్తానని హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు. అంతకుముందు ఇళ్లపట్టాలపై ప్రశ్నించిన దళితనేతలు తలూపురు రాజు, జి. దాదులూరిపై ఆత్మకూరు ఎస్ఐ దౌర్జన్యం చేయగా, ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. తమ పట్టాలను అగ్రవర్ణాలకు ఇస్తే దళితుల సత్తా ఏమిటో ఎమ్మెల్యే తోపుదుర్తికి చూపిస్తామని వారు హెచ్చరించారు.



## డాక్టర్ ఉమ ఉదారత స్ఫూర్తిదాయకం

**టీడీపీ జాతీయ అధ్యక్షులు చంద్రబాబు**

అమరావతి, అక్టోబరు 7 (చైతన్యరథం): గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రికి తన ఆస్తిని విరాళంగా ఇచ్చిన డాక్టర్ ఉమ గవిని తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు అభినందించారు. ఎన్ఆర్ఐ డాక్టర్ ఉమ ఉదారత ఎంతో స్ఫూర్తిదాయకం అని కొనియాడుతూ శుక్రవారం ట్వీట్ చేశారు. గుంటూరు ప్రభుత్వ వైద్య కళాశాల పూర్వ విద్యార్థిని, ప్రస్తుతం అమెరికాలో స్థిరపడిన డాక్టర్ గవిని ఉమ ప్రభుత్వ ఆస్పత్రిలో 'మెటర్నిటీ బ్లాక్'నిర్మాణం కొరకు తన యావదాస్తి దాదాపు 20 కోట్ల రూపాయలను విరాళంగా ప్రకటించారు.

## నవంబర్ 8తో ముగియనున్న లలిత్ పదవీ కాలం

న్యూఢిల్లీ: సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి యూయూ లలిత్ పదవీ కాలం నవంబర్ 8న ముగియ నుంది. ఆయన ఆరోజు రిటైర్ కాబోతున్నారు. ఈ నేపథ్యంలో తదుపరి సీజేఐగా ఎవరిని నియమిస్తారో చెప్పాలంటూ జస్టిస్ లలిత్‌కు కేంద్ర న్యాయశాఖ లేఖ రాసింది. కేంద్ర న్యాయమంత్రి కిరణ్ రిజిజు లేఖ రాశారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 124 (2) ప్రకారం సీజేఐ నియామకం జరుగుతుంది. సీనియార్టీ ప్రకారం జస్టిస్ డీవై చంద్రచూడ్ తదుపరి సీజేఐగా బాధ్యతలు చేపట్టే అవకాశాలు కనిపిస్తున్నాయి. జస్టిస్ యూయూ లలిత్ తర్వాత ఈయనే సీనియర్. దీంతో, జస్టిస్ చంద్రచూడ్ పేరును సీజేఐ ప్రతిపాదించే అవకాశం ఉంది. ఒకవేళ సీజేఐగా జస్టిస్ చంద్రచూడ్ బాధ్యతలను చేపడితే రెండేళ్ల పాటు ఆయన ఆ పదవిలో ఉంటారు. 2024 నవంబర్ 10న ఆయన రిటైర్ అవుతారు.

# రాజధాని పేరుతో ఉత్తరాంధ్ర భూములు స్వాహా!

- దోపిడీలు, లూటీలతో రాష్ట్రం సర్వనాశనం
- ఇదే జగన్‌రెడ్డి చేసిన అభివృద్ధి వికేంద్రీకరణ
- ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, కాపు, బ్రాహ్మణ సబ్ ప్లాన్ నిధుల దారిమళ్లింపు
- అమరావతి రైతులను అడ్డుకోవడానికి ఉత్తరాంధ్ర జగన్ జాగీరుకాదు
- టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు బొండా ఉమామహేశ్వరరావు

అమరావతి, అక్టోబరు 7 (చైతన్య రథం): దోపిడీలు, లూటీలతో రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారని, జగన్‌రెడ్డి మూడున్న రేళ్ల పాలనలో చేసిన అభివృద్ధి వికేంద్రీకరణ ఇదే అని టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు బొండా ఉమామహేశ్వరరావు ఎద్దేవా చేశారు. మంగళగిరిలోని పార్టీ జాతీయ కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో శుక్రవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆయన మాటలు యథాతథం గా... రాజధాని పేరుతో విశాఖలో, ఉత్తరాంధ్రలో భూముల స్వాహా చేశారు. జీవోల మీద జీవోలు ఇచ్చి ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, కాపు, బ్రాహ్మణ వర్గాల సబ్ ప్లాన్ నిధులను దారిమళ్లించారు. అమరావతి రైతులను అడ్డుకోవడానికి ఉత్తరాంధ్రప్రాంతం జగన్ రెడ్డి, మంత్రుల జాగీరో, వాళ్ల అబ్బ జాగీరోకాదు.

జగన్‌రెడ్డి మంత్రివర్గం మూడున్నరేళ్లపాలనలో అభివృద్ధి వికేంద్రీకరణ అనే మాటకు అర్థమే మార్చేశారు. దోచుకో.. దాచుకో... పారిపో అనే 3 విధానాల ఓనే 3 రాజధానుల ముసుగులో రాష్ట్రవ్యాప్తంగా అమలుచేస్తున్నారు. 5 ఏళ్లు అహర్నిశలు కష్టపడిన చంద్రబాబు అమరావతిని వడ్డించిన విస్తరిలా తయారు చేశారు. జగన్మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రయ్యాక అది కుక్కలు చింపిన విస్తరి కన్నా దారుణంగా తయారైంది. భూములతోపాటు సర్వంకోల్పోయిన రైతులు కడుపుమంటతో న్యాయం కోసం రోడ్డెక్కితే మంత్రులంతా ఒళ్లుకొవ్వెక్కి ఇష్టానుసారం మాట్లాడుతున్నారు. అభివృద్ధి వికేంద్రీకరణ అనేమాటకు ముఖ్యమంత్రికి, మంత్రులకు అర్థమే తెలియదు.



ప్రజల్ని, రాష్ట్రాన్ని లూటీ చేయడం, దోచుకోవడమే అసలైన అభివృద్ధి వికేంద్రీ కరణ అన్నట్లుగా వారి తీరుంది.

## ఒక్క జిల్లా అయినా రూ.కోటి అభివృద్ధి జరిగిందా?

మంత్రులు ఎవరైనా సరే, జగన్మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చిన తరువాత ఏ జిల్లాలో అయినా కోటి రూపాయల అభివృద్ధి జరిగిందని చెప్పగలరా? వాస్తవాలతో నిరూపించగలరా? మూడున్నరేళ్ల పాలనతో రాష్ట్రాన్నిసర్వనాశనం చేసి, పదేళ్లపాటు వెనక్కు తీసుకెళ్లారన్నది ఎవరూ కాదనలేని పచ్చినిజం.

ఆఖరికి కేంద్రప్రభుత్వం పంచాయతీల అభివృద్ధి కోసం కేటాయించిన దాదాపు రూ.12వేల కోట్ల నిధుల్ని కూడా ఈ ముఖ్యమంత్రి దారిమళ్లించాడు. ఆ నిధులన్నీ ఏమయ్యాయంటే సమాధానంలేదు. ఆఖరికి సర్పంచ్‌లు కోర్టులకు వెళితే, ప్రభుత్వాధికారులు న్యాయస్థానంలో చేతులుకట్టుకొని నిలబడాల్సిన దుస్థితి వచ్చింది. అధికారులు కోర్టుల చుట్టూ తిరిగి చీవాట్లు తింటున్నారుగానీ, ఈ ప్రభుత్వంలో పంచాయతీలకు నిధులు మాత్రం రావడంలేదు. పంచాయతీ సర్పంచ్‌లు రోడ్లపైకి వచ్చి భిక్షాటనచేసే దుస్థితికి రావడమేనా జగన్‌రెడ్డి చెబుతున్న అభివృద్ధి వికేంద్రీకరణ?

## రాజధాని పేరుతో విశాఖ కేంద్రంగా రూ.40 వేల కోట్లు స్వాహా!

విశాఖను రాజధాని చేస్తామని చెప్పి, అక్కడి ప్రభుత్వ ఆస్తులను తాకట్టుపెట్టి రుణాలు పొందారు. ఎమ్మార్వో కార్యాలయం, రైతుబజార్ సహా విద్యాసంస్థలు, ఇతర ప్రభుత్వభవనాలు తాకట్టు పెట్టి తెచ్చిన రూ.40 వేల కోట్ల సొమ్ము ఏమైందో జగన్మోహన్‌రెడ్డి చెప్పాలి. ఒక్క రాజధాని కట్టలేని అసమర్థ జగన్మోహన్‌రెడ్డి మూడు రాజధానులు ఎలా కడతాడో ప్రజలకు చెప్పాలి. 3 రాజధానులపై ఈ ప్రభుత్వానికి ఉన్న సమగ్ర విధానం ఏమిటోచెప్పాలి.

మూడున్నరేళ్ల పాలనలో ఈ ప్రభుత్వం విశాఖలో ఎక్కడైనా ఒక్కతట్ట మట్టి వేసిందా? వికేంద్రీకరణపై ఈ ప్రభుత్వం ఏం చేసిందో, గత ప్రభుత్వంలో ఏం జరిగిందో జగన్మోహన్‌రెడ్డి శ్వేత పత్రం విడుదల చేయగలడా?. ఉత్తరాంధ్ర, విశాఖ ప్రాంతవాసులకు ఈ ప్రభుత్వంపై నమ్మకం ఉందా? అమరావతి రైతుల్ని ఉత్తరాంధ్రలో అడుగుపెట్టనీయరా? అదేమన్నా జగన్మోహన్‌రెడ్డి, వైసీపీ నేతల అబ్బ జాగీరా? రైతుల్ని, మహిళల్ని అడ్డు కుంటే ప్రజలే వైసీపీ నేతల చొక్కాలు పట్టుకొని సమాధానం చెబుతారు. బొత్స సత్యనారాయణ, సీదిరి అప్పలరాజు, గుడి వాడ అమర్నాథ్ సహా మంత్రులు, వైసీపీ నేతలు ఎవరైనా ఒళ్లు దగ్గరపెట్టుకొని మాట్లాడాలని బొండా ఉమామహేశ్వరరావు తీవ్ర స్వరంతో హెచ్చరించారు.

## రూ.26,448 కోట్ల బీసీ సబ్ ప్లాన్ నిధులు దారి మళ్లింపు

జగన్ ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ, బీసీలకు ఏం చేసిందో ఆయావర్గాల వైసీపీ నేతలు సమాధానం చెప్పగలరా? రూ.26,448కోట్ల బీసీ సబ్ ప్లాన్ నిధులను దారి మళ్లించిన జగన్మోహన్‌రెడ్డిని నిల దీసే ధైర్యం వైసీపీలోని బీసీ నేతలకు ఉందా? రూ.4,341కోట్ల ఎస్సీ సబ్‌ప్లాన్ నిధులు, రూ.662కోట్ల ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు ఎవరి జేబుల్లోకి వెళ్లాయో అధికారంలో ఉన్న ఎస్సీ, ఎస్టీ నేతలు చెప్పాలి. రూ.1483 కోట్ల మైనారిటీల నిధులను దిగమింగిన జగన్మోహన్‌రెడ్డి, వారి గొంతు కోసింది వాస్తవం కాదా? కాగ్ వంటి కేంద్ర విభాగానికే అంతుచిక్కని విధంగా ఈ ప్రభుత్వం, ముఖ్య మంత్రి పేదల సొమ్ముని స్వాహాచేశాడు. బీసీ, ఎస్టీ, ఎస్టీ, మైనారిటీ, కాపుల నిధుల్ని దిగమింగడానికేనా ప్రజలు వైసీపీ నేతల్ని, జగన్మోహన్‌రెడ్డిని గెలిపించింది? ఆయా వర్గాలకు చెందిన వైసీపీ నేతలు, మంత్రులు మేము లేవనెత్తిన అంశాలపై ఏం సమాధానం చెబుతారు? (నిధుల మళ్లింపు జీవోలను ఉమ విలేకరులకు చూపించారు).

## అభివృద్ధి వికేంద్రీకరణపై బహిరంగచర్చకు సిద్ధమేనా?

రాజధాని అమరావతి విషయంలో జగన్మోహన్ రెడ్డి తీరు అమ్మకు అన్నంపెట్టలేని వాడు చిన్నమ్మకు చీరలు కొనిపెడతానన్నట్లుగా ఉంది. అసలు వికేంద్రీకరణపై ఈ ప్రభుత్వానికి నిజంగా అవగాహన ఉంటే దానిపై మేము బహిరంగ చర్చకు సిద్ధంగా ఉన్నామని స్పష్టంచేస్తున్నా. టీడీపీ ప్రభుత్వంలో ఒక్కో ప్రాంతంలో ఒక్కోరకమైన అభివృద్ధి జరిగింది, అదీ అసలైన అభివృద్ధి వికేంద్రీకరణ అంటే. ఒక్క రాష్ట్రానికి ఒకటే రాజధాని అని న్యాయస్థానాలు చెబుతున్నా వినకుండా, ఈ ప్రభుత్వం కావాలనే డైవర్షన్ పాలిటిక్స్ చేస్తోంది. అమరావతి రైతులు గతంలో న్యాయస్థానం-దేవస్థానం యాత్ర చేస్తే ప్రజల నుంచి అపూర్వ ఆదరణ లభించింది. నేడు జరుగుతున్న అమరావతి-అరసవెల్లి పాదయాత్రకు కూడా అంతకు మించిన ప్రజాదరణ లభిస్తోంది. అమరావతికి, ఆ ప్రాంత రైతులకు ప్రజల్లో ఆదరాభిమానాలు పెరగడాన్ని చూసి ఓర్వలేకనే మంత్రులు ఇష్టానుసారం నోరుపారేసుకుంటున్నారు.

# గిరిజన భూముల దోపిడీకే 3 రాజధానులు

- ఎస్టీలపై ప్రభుత్వ దమనకాండ రాష్ట్ర ఎస్టీ కమిషన్‌కు కనిపించడంలేదా?
- తండ్రి బయ్యారం భూములు కాజేస్తే, కొడుకు గిరిజన భూములపై కన్నేశాడు
- జగన్ రెడ్డికి భజన చేస్తున్న రాష్ట్ర ఎస్టీ కమిషన్
- టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ధారునాయక్



అమరావతి, అక్టోబరు 7(చైతన్యరథం): గిరిజనుల భూములు, విలువైన ఖనిజ సంపదను కొల్లగొట్టడానికే జగన్‌రెడ్డి మూడు రాజధానులంటున్నాడని తెలుగుదేశంపార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ఎం.ధారు నాయక్ మండిపడ్డారు. మంగళగిరిలోని పార్టీజాతీయ కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో శుక్రవారం జరిగిన విలేకరుల సమావేశంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి మొగిలి కల్లయ్యతో కలిసి ధారునాయక్ మాట్లాడారు. ఆయన మాటలు యథాతథంగా... పాడేరులోని భూముల స్వాహాకు విజయసాయిరెడ్డి సిద్ధమయ్యాడు. ఉత్తరాంధ్ర ముఖ్యంగా విశాఖలోని గిరిజనుల్ని రోడ్ల పాలు చేసి, వారి భూములు కొల్ల గొట్టే ఎత్తుగడలో భాగమే మూడు రాజధానుల ప్రకటన. మూడున్నరేళ్ల జగన్మోహన్‌రెడ్డి పాలన ఆసాంతం గిరిజనులకు తీరని శోకమే. గిరిజనుల కోసం జగన్ రెడ్డి ఏర్పాటు చేసిన ఎస్టీ కమిషన్ వైసీపీ భజన విభా గంగా మారింది. రాష్ట్ర ఎస్టీ కమిషన్ రాజకీయాలకు అతీతంగా వ్యవహరించి,గిరిపుత్రులకు అండగా నిలవాల్సింది పోయి, ప్రభుత్వానికి సన్నాయి నొక్కులు నొక్కుతోంది. గత ప్రభుత్వాన్ని, ప్రతిపక్షాలను ఎస్టీ కమిషన్ విమర్శించడం రాజకీయం కాదా? ఎస్టీ కమిషన్ చైర్మన్, సభ్యులు తమతీరు మార్చుకోకుంటే గ్రా మాల్లో తిరగలేరు. ఏజెన్సీ ప్రాంతాల్లో గిరిజనులకే ఉద్యోగావకాశాలు కల్పించే జీవో నెం-3ని సుప్రీం కోర్టు కొట్టేస్తే, అన్ని రాష్ట్రాలు అప్పీల్‌కు వెళ్లాయి. జగన్ ప్రభుత్వం ఎందుకు అప్పీల్ చేయలేదని ఏనాడైనా రాష్ట్ర ఎస్టీ కమిషన్ ప్రశ్నించిందా? గతంలో జగన్‌రెడ్డి తండ్రి రాజశేఖర్‌రెడ్డి కూడా బయ్యారంలోని గిరిజన భూముల్ని కాజేశాడు. పాడేరు ప్రాంతంలోని గిరిజన భూముల్ని దోచుకోవడానికే విజయసాయిరెడ్డి ఇప్పటికే తన మనుషుల్ని అక్కడ ఉంచాడు. జగన్‌రెడ్డి, విజయసాయిరెడ్డి భూ దోపిడీకి అంతిమంగా బలవుతోంది ఉత్తరాంధ్ర గిరిజనులే.

### గిరిజనులపై జరిగే దారుణాలు ఎస్టీ కమిషన్‌కు కనిపించడంలేదా?

పల్నాడు జిల్లా నకరికల్లు మండలంలో గిరిజన మహిళను శ్రీనివాసరెడ్డి అనే వ్యక్తి ట్రాక్టర్‌తో ఢీకొట్టి చంపితే అతనిపై ఏం చర్యలు తీసుకున్నారు. ఆ మహిళ కుటుంబానికి ఎస్టీ కమిషన్ ఏం న్యాయం చేసింది? పల్నాడు జిల్లా మాచర్ల మండలం అనుపులో గిరిజన మహిళపై అత్యాచారం జరిగితే ఎస్టీ కమిషన్ ఏం చేసింది? గిరిజనులపై జరుగుతున్న దారుణాలు రాష్ట్ర ఎస్టీ కమిషన్‌కు కనిపించడంలేదా? టీడీపీ ప్రభుత్వంలో గిరిజనులకు అమలైన పథకాలన్నింటినీ జగన్‌రెడ్డి తొలగించినా కమిషన్ సభ్యులు నోరుమెదపలేని దుస్థితిలో ఉన్నారు. గిరిజన శాఖ మంత్రి తన నియోజక వర్గానికే మంత్రా? లేక రాష్ట్రానికి మంత్రా అన్న సందేహం కలుగుతోంది. టీడీపీ ప్రభుత్వం 500కు పైబడి జనాభా ఉన్న గిరిజన తండాలను ప్రత్యేక పంచాయతీలుగా ప్రకటించి నిధులు కేటాయించింది. జగన్‌రెడ్డి అధికారంలోకి వచ్చాక ఆ నిధులన్నీ ఆపేశాడు. వైసీపీ ప్రభుత్వం వచ్చాక ఒక్క గిరిజన తండాకైనా చిన్నరోడ్డు వేసిందా? బ్యాక్ లాగ్ పోస్టుల భర్తీ, తండాలకు తాగు నీరు, వైద్య సౌకర్యం వంటివాటిని వైసీపీ ప్రభుత్వం పూర్తిగా విస్మరించింది. కేంద్రంనుంచి గిరిజనులకు అందే ప్రయోజనాలను కూడా జగన్ ప్రభుత్వం తుంగలో తొక్కింది. ఆర్వోఎఫ్ఆర్(అటవీభూములపై గిజనులకుహక్కులు కల్పించడం) పథకాన్ని జగన్‌రెడ్డి పూర్తిగా అటకెక్కించాడు. గిరిజన పాఠశాలల్లో ఉపాధ్యాయులు లేక ఉత్తీర్ణతా శాతం పడిపోయింది. 200యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అని చెప్పిన జగన్‌రెడ్డి, ఇప్పుడు పట్టణాల్లోని వారికి అది వర్తించదంటున్నాడు.

### 700 మంది సలహాదారుల్లో ఒక్క గిరిజనుడు కూడా లేడు

వైసీపీ ప్రభుత్వంలో 700 మంది సలహాదారులుంటే వారిలో ఒక్క గిరిజనుడు కూడా లేడు. వైసీపీ ప్రభుత్వంలో గిరిజనులకు జరుగుతున్న అన్యాయం మాటల్లో వర్ణించలేనిది. విశాఖ, ఉత్తరాంధ్రలోని గిరిజనభూముల్ని, విలువైన ఖనిజసంపదను దోచుకోవడానికే జగన్‌రెడ్డి మూడు రాజధానులంటున్నాడు. తాడేపల్లి ప్యాలెస్ దాటి బయటకు రాలేని వ్యక్తికి 3 రాజధానులున్నా, 30 రాజధానులున్నా ఉపయోగం లేదు. గతంలో గిరిజనులు ప్రమాదవశాత్తూ మరణిస్తే, వారికి రూ.5 లక్షలు అందేవి. జగన్‌రెడ్డి అధికారంలోకి వచ్చీరాగానే ఆ పథకాన్ని రద్దు చేశాడు. వైసీపీ ప్రభుత్వం తమకు చేస్తున్న అన్యాయాన్ని గిరిజనులు గ్రహించి పోరాటానికి సిద్ధం కావాలని ధారునాయక్ పిలుపు ఇచ్చారు.

### జీవో నెం.3పై అసెంబ్లీలో తీర్మానం చేయాలి : మొగిలి కల్లయ్య

గిరిజనులకు తీరని అన్యాయంచేస్తున్న జగన్ ప్రభుత్వాన్ని వదిలేది లేదని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి మొగిలి కల్లయ్య హెచ్చరించారు. జగన్ రెడ్డికి భజన చేస్తున్న గిరిజన నేతలంతా వారి మనస్సాక్షిని ప్రశ్నించుకోవాలన్నారు. బడుగు, బలహీన వర్గాలవారంతా సమానంగా, సంతోషంగా ఉండాలన్న సదుద్దేశంతో అంబేద్కర్ మహనీయుడు రాజ్యాంగాన్ని రూపొందించినట్లు చెప్పారు. వైసీపీ ప్రభుత్వం అలాంటి రాజ్యాంగానికి తూట్లుపొడుస్తూ, గిరిజనులను దారుణంగా అణచివేస్తోందని మండిపడ్డారు. గిరిజన రిజర్వేషన్లను జగన్‌రెడ్డి తగ్గించాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉపాధి రంగాలను ప్రైవేట్ పరంచేయడానికి సిద్ధమయ్యాడన్నారు. వైసీపీ ప్రభుత్వం తక్షణమే గిరిజన రిజర్వేషన్లు పెంచాలని డిమాండ్ చేశారు. గిరిజన నేతల హౌస్ అరెస్ట్ లను తక్షణమే నిలిపేయాలని టీడీపీ గిరిజన విభాగం తరుపున డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు. జగన్మోహన్ రెడ్డికి అడవిబిడ్డలపై ఏమాత్రం చిత్తశుద్ధిఉన్నా తక్షణమే జీవోనెం.3పై శాసనసభలో తీర్మానం చేసి, కేంద్రప్రభుత్వానికి పంపాలన్నారు. అన్ని ప్రభుత్వశాఖల్లోని ఖాళీలను ముఖ్యమంత్రి వెంటనే భర్తీ చేయాలని మొగిలి కల్లయ్య డిమాండ్ చేశారు.

# ఉత్తరాంధ్ర గ్రాడ్యుయేట్ టీడీపీ ఎమ్మెల్సీ అభ్యర్థిగా చిన్ని కుమారిలక్ష్మి

అమరావతి, అక్టోబరు 7 (చైతన్యరథం): తెలుగుదేశం పార్టీ తరపున ఉత్తరాంధ్ర జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా గాదు చిన్ని కుమారి లక్ష్మిని ప్రకటించారు. పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు పార్టీ అభ్యర్థిగా ఆమె పేరును పార్టీ రాష్ట్ర అధ్యక్షులు కింజరాపు అచ్చెన్నాయుడు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. భీమిలీ నియోజకవర్గానికి చెందిన చిన్నికుమారి లక్ష్మీ బీసీ వర్గానికి చెందిన నాగవంశీయులు. ఆమె వయస్సు 48 సంవత్సరాలు. ఆమె ప్రస్తుతం జీవీఎంసీ 2వ వార్డు తెలుగుదేశం పార్టీ కార్పొరేటర్‌గా ఉన్నారు. ఆమె గతంలో 2008-2010లో భీమిలీ మునిసిపల్ చైర్‌పర్సన్‌గా సేవలందించారు.



ఆమెకు పార్టీ రాష్ట్ర మహిళ విభాగంలో పనిచేసిన అనుభవం ఉంది. ఆమె భర్త గాదు అప్పలనాయుడు 1986లో తెలుగు యువత జిల్లా అధ్యక్షులుగా ఉన్నారు. ఆ తరువాత పార్టీ విశాఖ జిల్లా కార్యనిర్వహణ కార్యదర్శి, ప్రధాన కార్యదర్శి వంటి అనేక పదవులలో పార్టీకి సేవ చేశారు. వారి కుటుంబం మొదటి నుంచి పార్టీలోనే ఉంటూ పార్టీ కోసం పనిచేసింది.




# మతవివాదంలో చిక్కుకున్న ఢిల్లీ మంత్రి రాజేంద్ర పాల్



న్యూఢిల్లీ, అక్టోబరు 7: ఆమ్ ఆద్మీ పార్టీ నేత, ఢిల్లీ రాష్ట్ర మంత్రి రాజేంద్ర పాల్ గౌతమ్ హిందు దేవుళ్లపై చేసిన వ్యాఖ్యలతో వివాదంలో చిక్కు కున్నారు. ఇటీవల ఢిల్లీలో జరిగిన సామూహికంగా బౌద్ధ మతంలోకి చేరే కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు. అక్కడ రాజేంద్రపాల్ తోపాటు పలువురు తాము హిందు దేవుళ్లను, దేవతలను విశ్వసించం అని, పూజించం అని ప్రతిజ్ఞ చేశారు. ఈ వీడియో వైరల్ అవడంతో బీజేపీ నేతలు ఆయనపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఢిల్లీలోని అంబేద్కర్ భవన్‌లో బుధవారం జరిగిన ఈ కార్యక్రమంలో దాదాపు పదివేల మంది బౌద్ధ మతం స్వీకరించారు. అక్కడ చాలా మంది "నాకు బ్రహ్మ, విష్ణు, మహేశ్వరులపై నమ్మకం లేదు, నేను వారిని పూజించను. దేవుని అవతారాలుగా చెప్పన్న శ్రీరాముడు, శ్రీకృష్ణుడుపై నాకు విశ్వాసం లేదు, నేను వారిని పూజించను" అని ప్రతిజ్ఞ చేశారు. అంబేద్కర్ బౌద్ధం స్వీకరించిన సమయంలో ధమ్మ చక్ర ప్రవర్తన్ దిన్ పేరుతో ఓ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆ తర్వాత దానిని ప్రతి ఏడాది నిర్వహిస్తున్నారు.

ఈ వీడియో వైరల్ అవడమే కాక, రాజేంద్ర పాల్ గౌతమ్ ట్విటర్ వేదికగా ఓ సందేశాన్ని కూడా ఇచ్చారు. అశోక విజయ దశమినాడు 'మిషన్ జై భీమ్' క్రింద పదివేల మందికిపైగా మేధావులు కుల రహిత, అంటరానితనం లేని భారత దేశాన్ని రూపొందించేందుకు ప్రతిజ్ఞ చేశారని తెలిపారు. బుద్ధునివైపు ప్రయాణించాలని, జై భీమ్ పిలుస్తోందని పేర్కొన్నారు.

**దేశాన్ని ముక్కలు చేసే కుట్ర: బీజేపీ ఆగ్రహం**

ఇదంతా దేశాన్ని ముక్కలు చేసే కుట్ర అని బీజేపీ ఆరోపించింది. ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ మంత్రివర్గంలోని మంత్రి రాజేంద్రపాల్ దేశాన్ని ముక్కలు చేసే ప్రాజెక్టును అమలు చేస్తున్నారని బీజేపీ నేత అమిత్ మాలవీయ ట్వీటర్‌లో దుయ్యబట్టారు. బీజేపీ ఎంపీ మనోజ్ తివారీ విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ, రాజేంద్ర పాల్ గౌతమ్ వ్యాఖ్యలు హిందూ, బౌద్ధ మతాలను అవమానపరచేవిధంగా ఉన్నాయన్నారు. ఆమ్ ఆద్మీ పార్టీ మంత్రులు అల్లర్లను రెచ్చగొట్టేందుకు ప్రయత్నిస్తున్నారని మండిపడ్డారు.

బీజేపీ వ్యాఖ్యలపై మంత్రి రాజేంద్ర పాల్ గౌతమ్ స్పందించారు. బీజేపీ దేశ వ్యతిరేక శక్తి అని ఆరోపించారు. తనకు బౌద్ధ మతంపై విశ్వాసం ఉందని తెలిపారు. ఈ విషయమై ఎవరికైనా ఎందుకు ఇబ్బంది ఉండాలని ప్రశ్నించారు.. ఏ మతాన్నయినా అనుసరించే స్వేచ్ఛ రాజ్యాంగం ఇచ్చినట్లు తెలిపారు. ఆప్ అంటే బీజేపీ భయపడుతోందని చెప్పారు. వారు కేవలం బూటకపు కేసులను మాత్రమే పెట్టగలరని రాజేంద్రపాల్ గౌతమ్ అన్నారు.



# దేశవ్యాప్తంగా 35చోట్ల ఈడీ దాడులు

హైదరాబాద్, అక్టోబరు 6: ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసుకు సంబంధించి ఎన్ ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) శుక్రవారం తెల్లవారుజాము నుంచి హైదరాబాద్, ఢిల్లీ, పంజాబ్‌లోని 35 ప్రదేశాల్లో దాడులు చేస్తోంది. మద్యం కంపెనీలు, డిస్ట్రిబ్యూటర్లు, సరఫరా గొలుసు నెట్‌వర్క్‌లకు సంబంధించిన వారికి చెందిన ప్రాంగణాల్లో అధికారులు ఏకకాలంలో సోదాలు నిర్వహించారు. సోదాలు కొనసాగుతూనే ఉన్నాయి. హైదరాబాద్‌లోని జూబ్లీహిల్స్, కూకట్‌పల్లితోపాటు మరో రెండు చోట్ల మొత్తం నాలుగు చోట్ల సోదాలు నిర్వహిస్తున్నారు.

కాగా, ఈ దాడుల విషయమై ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ కేంద్రంపై మరోసారి విరుచుకుపడ్డారు. ఈ దాడుల వ్యవహారాన్ని "డర్టీ పాలిటిక్స్"గా పేర్కొన్నారు. డిప్యూటీ సీఎం మనీష్ సిసోడియాకు వ్యతిరేకంగా సాక్ష్యాలు సంపాధించాలన్న ఏకైక లక్ష్యంతో మూడు నెలల నుంచి 500 కంటే ఎక్కువ దాడులు నిర్వహిస్తున్నట్లు విమర్శించారు. 300 పైచిలుకు మంది సీబీఐ/ఈడీ అధికారులు 24 గంటలూ పనిచేస్తున్నట్లు తెలిపారు. అయితే, ఇప్/టి వరకు ఏ రకమైన ఆధారం లభించలేదని, అంటే ఎక్కడా ఏ తప్పూ జరగలేదని స్పష్టమవుతోందన్నారు. ఇంత మంది అధికారుల సమయాన్ని తమ నీచ రాజకీయాల కోసం వృథా చేస్తున్నారని మండిపడ్డారు. ఇలాంటి దేశం ఎలా పురోగమిస్తుందని కేజ్రీవాల్ ప్రశ్నించారు.

# మంచు దిబ్బల నుంచి 26 మృతదేహాల వెలికితీత

**ఉత్తరకాశీలో కొనసాగుతున్న రెస్క్యూ ఆపరేషన్**

డెహ్రాడూన్, అక్టోబరు 6: ఉత్తరాఖండ్ రాష్ట్రం ఉత్తర కాశీలోని మంచు దిబ్బల నుంచి గత నాలుగు రోజులలో శుక్రవారం వరకు రెస్క్యూ టీమ్స్ 26 మృత దేహాలను వెలికితీశాయి. గత మంగళవారం హిమపాతం సంభవించి మంచు దిబ్బల కింద చిక్కు కున్న పర్వతారోహకుల కోసం రెస్క్యూ ఆపరేషన్ కొనసాగుతోంది. కశ్మీర్‌లోని ఓ మౌంటెనీరింగ్ ఇన్‌స్టి ట్యూట్‌లో శిక్షణ పొందుతున్న 29మంది ట్రెయినీ పర్వతారోహకులు మంగళవారం ఉత్తరకాశీలోని ఓ పర్వతం బేస్ క్యాంప్‌కు చేరుకున్నారు. అనంతరం పర్వతాన్ని అధిరోహించడం మొదలుపెట్టారు. ఉదయం 9 గంటల సమయంలో 16వేల అడుగుల ఎత్తుకు వెళ్లిన తర్వాత ఒక్కసారిగా హిమపాతం సంభవించింది.దాంతో పర్వతారోహకులంతా ఆ మంచు దిబ్బల కింద గల్లంతయ్యారు. సమాచారం అందుకున్న అధికారులు వెంటనే రెస్క్యూ టీమ్స్‌ను రంగంలోకి దించి గాలింపు చేపట్టారు. ఆర్మీ, నేషనల్ డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్, ఉత్తరాఖండ్ స్టేట్ డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్, ఇండో టిబెటన్ బార్డర్ పోలీస్ తదితర బృందాలు సహాయక చర్యల్లో పాల్గొన్నాయి. మంగళవారం సెర్చింగ్ ఆపరేషన్‌లో నాలుగు మృతదేహాలు లభ్యమయ్యాయి. బుధవారం ఒక్క మృతదేహం కూడా లభించలేదు. గురువారం 15 మృతదేహాలను, శుక్రవారం సాయంత్రం నాలుగు గంటల వరకు మరో 7 మృత దేహాలను వెలికితీశారు. గాలింపు చర్యల్లో మొత్తం 26 మృతదేహాలు లభ్యమయ్యాయి. మిగతా ముగ్గురి మృతదేహాల కోసం ఆపరేషన్ కొనసాగుతోంది.








## రష్యాలో మానవహక్కుల పర్యవేక్షణకు
# ఐక్యరాజ్యసమితి నిర్ణయం

జెనీవా: రష్యాలో మానవహక్కుల పరిస్థితిని పర్యవేక్షించడానికి 47మంది సభ్యులతో కూడిన ఐక్యరాజ్యసమితి మానవహక్కుల సంఘం ఆమోదం తెలిపింది. హంగేరి మినహా యూరోపియన్ దేశాలు చేసిన ప్రతిపాదనను యుఎన్ మానవ హక్కుల మండలి శుక్రవారం అంగీకరించింది. రష్యాను పర్యవేక్షించడానికి ప్రత్యేక రిపోర్టర్ అని పిలవబడే వ్యక్తిని నియమించడానికి 17 దేశాలు అనుకూలంగా ఓటు వేశాయి. చైనా, క్యూబా, వెనిజులాతో సహా 24 దేశాలు గైర్హాజరు కాగా, ఆరు నో అని ఓటు వేశాయి. ఉక్రెయిన్‌లో రష్యా యుద్ధంపై కౌన్సిల్‌ను తొలగించిన కొన్ని నెలల తర్వాత ఈ ఓటింగ్ నిర్వహించారు. రష్యాలోని పరిస్థితిని లోతుగా పరిశోధించాలని హక్కుల సంఘం నిర్ణయించడం ఇదే మొదటిసారి.

అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ యుద్ధానికి కేంద్రంగా ఉన్న మూడు దేశాలైన బెలారస్, రష్యా, ఉక్రెయిన్‌లకు చెందిన హక్కుల ఛాంపియన్‌లకు ఈ ఏడాది నోబెల్ శాంతి బహుమతిని ప్రకటించిన రెండు గంటల లోపే యుఎన్ మానవహక్కుల సంఘం ఈ నిర్ణయం తీసుకుంది. ఓటింగ్‌కు ముందు రష్యా రాయబారి గెన్నాడి గాటిలోవ్ ఈ చర్యను తప్పుబట్టారు. పాశ్చాత్య దేశాలు తమ రాజకీయ లక్ష్యాలను సాధించడానికి కౌన్సిల్‌ను ఉపయోగిస్తున్న విధానానికి ఇదొక ఉదాహరణ అని అన్నారు.

## చంద్రుని అద్భుత చిత్రాన్ని తీసిన
# ఆస్ట్రో ఫోటోగ్రాఫర్



న్యూయార్క్: ఒక ఆస్ట్రోఫోటోగ్రాఫర్ తాజాగా షేర్ చేసిన చంద్రుని అద్భుతమైన చిత్రం ఇంటర్నెట్ వినియోగదారులను మంత్రముగ్ధులను చేస్తోంది.


ఖగోళ ఫోటోగ్రాఫర్ ఒకరు Canon EOS 1200D తో జతచేయబడిన Celestron NexStar 8SEని ఉపయోగించి ఈ చిత్రాన్ని తీశారు.

ఒక ఖగోళ ఫోటోగ్రాఫర్ తీసిన చిత్రంలో లెక్కలేనన్ని బిలం గుర్తులు, సూర్యునిచే ప్రకాశించే చీలికలు స్పష్టంగా కన్పిస్తున్నాయి. ఇంటర్నెట్ వినియోగదారు దర్యా కవా మీర్జా అక్టోబర్ 1న రెడ్డిట్‌లో ఈ చిత్రాన్ని పంచుకున్నారు. నేను 8-అంగుళాల టెలిస్కోప్ ద్వారా సంగ్రహించిన అత్యంత పదునైన చంద్రుని చిత్రం అనే శీర్షికతో ఈ ఫోటోను షేర్ చేశారు. చిత్రం చంద్రుని యొక్క ప్రకాశవంతమైన విభాగాన్ని చాలా వివరంగా చూపించింది. భూమి నుండి కంటితో చూసినప్పుడు చంద్రుడు పూర్తిగా తెలుపు, బూడిద రంగులో లేదని కూడా ఇది చూపించింది. షేర్ చేసినప్పటి నుంచి ఈ చిత్రం 62,000 కంటే ఎక్కువ వ్యూస్ ను, దాదాపు 1,000 వ్యాఖ్యలను పొందింది. ఇది చాలా పదునైనది, రంగులు నిజంగా ఆహ్లాదకరంగా ఉన్నాయి, మంచి చిత్రాన్ని తీశారని ఒక వినియోగదారు రాశారు. ఇది చంద్రుని యొక్క ఉత్తమ ఫోటో అని మరొకరు చెప్పారు. ఇంత అందమైన చంద్రుని చిత్రాన్ని ఇంతకు ముందెన్నడూ చూడలేదు ఇంకొకరు వ్యాఖ్యానించారు. న్యూస్‌వీక్‌తో ఖగోళ ఫోటోగ్రాఫర్ మాట్లాడుతూ Celestron NexStar 8SEని ఉపయోగించి Canon EOS 1200D కెమెరాతో ఈ చిత్రాన్ని బంధించానని చెప్పారు. నేను 360 ముడి చిత్రాలను చిత్రీకరించడం ప్రారంభించాను, ఆపై రంగును బహిర్గతం చేయడానికి, ఉపరితలం యొక్క పదును, స్పష్టతను పెంచడానికి నేను వాటిని ఒకటిగా కలిపానని చెప్పాడు.

# నా హత్యకు నలుగురు వ్యక్తుల కుట్ర

## - పాక్ మాజీప్రధాని ఇమ్రాన్ ఖాన్ సంచలన వ్యాఖ్యలు

ఇస్లామాబాద్: నలుగురు వ్యక్తులు తనను హత్య చేయడానికి కుట్రపన్నారని పాకిస్థాన్ మాజీ ప్రధాని ఇమ్రాన్ ఖాన్ సంచలన వ్యాఖ్యలు చేశారు. తనకు ఏమైనా జరిగితే కుట్రదారుల పేర్లతో కూడిన వీడియోను విడుదల చేస్తానని ఇమ్రాన్ ఖాన్ ప్రకటించారు. దైవదూషణ ఆరోపణలపై నలుగురు వ్యక్తులు తనను హత్య చేసేందుకు కుట్ర పన్నుతున్నారని ఇమ్రాన్ ఆరోపిస్తూ తనకు ఏదైనా జరిగితే వారి పేర్లను దేశానికి వెల్లడిస్తానని హెచ్చరించారు. పాకిస్థాన్‌లోని పంజాబ్ ప్రావిన్స్ లో మియాన్‌వాలీలో జరిగిన ర్యాలీలో పాకిస్థాన్ తెహ్రీక్-ఇ-ఇన్సాఫ్ పార్టీ చైర్మన్ ఇమ్రాన్ ఖాన్ ప్రసంగిస్తూ తాను దైవదూషణకు పాల్పడినట్లు పాకిస్థాన్ ముస్లిం లీగ్-నవాజ్ (పీఎంఎల్-ఎన్) నేతలు ఆరోపిస్తున్నారని అన్నారు. ఈ కుట్ర వెనుక ఉన్న గేమ్ ఏమిటి... తలుపుల వెనుక కూర్చున్న నలుగురు వ్యక్తులు దైవదూషణ ఆరోపణలపై నన్ను చంపాలని నిర్ణయించుకున్నారని ఇమ్రాన్ ఖాన్ ఆరోపించారు. నన్ను హత్యచేసి దైవదూషణకు పాల్పడ్డాను కాబట్టి ఒక మతపరమైన మతోన్మాది నా ప్రాణాలు తీశాడని వారు చెప్పేలా పథకం రూపొందించారని అన్నారు. ఇటువంటి కుట్రదారులను దేశం క్షమించదని హెచ్చరించారు.



జాతీయ అసెంబ్లీని రద్దు చేసి దేశంలో తాజా ఎన్నికలను ప్రకటించాలని ఒత్తిడి చేసేందుకు ఈ వారంలో మెగా నిరసనకు సిద్ధం కావాలని ఇమ్రాన్ ఖాన్ పార్టీ కార్యకర్తలను కోరారు.

# కాణిపాకం అభిషేకం టికెట్లు ధరలు పెంచడం దారుణం

● ఆలయ అధికారుల తీరుపై సప్తగిరి ప్రసాద్ ఆగ్రహం



చిత్తూరు: ప్రముఖ పుణ్యక్షేత్రం కాణిపాకం స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయక స్వామి ఆలయంలో వివాదాస్పదమైన ప్రకటనతో అభిషేకం టికెట్లు ధరలు 700 నుండి ఒక్కసారి 5000 పెంచడం దారుణమని టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి సప్తగిరి ప్రసాద్ ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం మీడియాతో మాట్లాడిన ఆయన... ఆలయ అధికారులు ఇష్టానుసారంగా అభిషేక టికెట్లు ధర పెంచడంపై ప్రకటన సరైంది కాదన్నారు. పెంచిన రేట్లు వెంటనే తగ్గించాలని డిమాండ్ చేశారు. 14 గ్రామాలు ఉభయదారులు దీప దీప నైవేద్యాలు సమర్పించి కొన్ని వందల సంవత్సరాల నుండి ఆలయాన్ని కాపాడుకుంటూ వస్తున్నారని కనీసం వాళ్ళకే తెలియకుండా ఇలాంటి ప్రకటనలు చేయడం ఏంటని మాజీ బోర్డు చైర్మన్ మనీ నాయుడు ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో ఆలయ మాజీ బోర్డు చైర్మన్ మనీ నాయుడు, జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి కోదండయాదవ్, మాజీ జడ్పీటీసీలు వెంకటేష్ చౌదరీ, లత బాబునాయుడు, గాలి దిలీప్, జిల్లా పార్టీ పార్టీ కార్యదర్శి నరసింహులు నాయుడు, మాజీ సర్పంచ్ మధుసూదన్ నాయుడు, కాకర్ల వారి పల్లి హేమాద్రి నాయుడు, తెలుగు యువత రాష్ట్ర కోఆర్డినేటర్ శరవణ కుమార్, కానిపాకం విక్రమ్ ఆలయ ఉభయ దారుడు పార్థసారథి నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల్ని పీక్కుతినడమే లక్ష్యంగా వైసీపీ పాలన



మంగళగిరి (చైతన్యరథం) అక్టోబర్ 7: వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ప్రజల్ని పీక్కుతినడమే లక్ష్యంగా పాలన సాగిస్తోందని మంగళగిరి టీడీపీ నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం మంగళగిరి మండలం కురగల్లు గ్రామం గంగానమ్మపేటలో బాదుడే బాదుడు కార్యక్రమం నిర్వహించారు. జగన్‌రెడ్డి పాలనలో పెరిగిన ధరలు, ప్రభుత్వం అవలంభిస్తున్న విధానాలను వ్యతిరేకిస్తూ రూపొందించిన కరపత్రాలను ఇంటింటికి పంపిణీ చేశారు. రాష్ట్రాభివృద్ధి ఒక్క టీడీపీతోనే సాధ్యమన్న వారు వచ్చే ఎన్నికల్లో పార్టీని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ వ్యవహారాల సమన్వయకర్త నందం అబద్దయ్య, గ్రామ పార్టీ అధ్యక్షులు తోట రామారావు, మండల పార్టీ ఉపాధ్యక్షులు కొమ్మ సుకుమార్, గుంటూరు పార్లమెంట్ ఎస్సీ సెల్ అధ్యక్షులు వేమూరి మైనర్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# జ్యోతుల నవీన్‌కు అధినేత చంద్రబాబు అభినందనలు

● జగ్గంపేట నియోజకవర్గంలో మూడో రోజుకు చేరిన పాదయాత్ర



జగ్గంపేట (చైతన్యరథం) అక్టోబర్ 7: ప్రజావ్యతిరేక నిర్ణయాలను ఎండగడుతూ, ప్రజల్లో చైతన్యం నింపేందుకు జగ్గంపేట నియోజకవర్గంలో కాకినాడ పార్లమెంట్ అధ్యక్షులు జ్యోతుల నవీన్ చేపట్టిన పాదయాత్రకు అన్ని వర్గాల ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తోంది. ముఖ్యంగా నవీన్ చేపట్టిన పాదయాత్రకు టీడీపీ అధినేత చంద్రబాబు అభినందలు తెలిపారు. శుక్రవారం మధ్యాహ్నం గోనాడ గ్రామం నుండి ప్రారంభమైన జ్యోతుల నవీన్ పాదయాత్ర మూడవరోజు రామచంద్రపురం, తామరాడ శృంగరాయునిపాలెం, ఎస్ తిమ్మాపురం వరకు సాగింది. అనంతరం రాత్రికి భూపాలపట్నం గ్రామ సర్పంచ్ వీరంరెడ్డి కాశిబాబు ఇంటి వద్ద బస చేశారు. ఈ సందర్భంగా నవీన్ మాట్లాడుతూ... వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జగన్మోహన్ రెడ్డి ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగడుతూ, ప్రజలకి మేమున్నామనే భరోసా ఇస్తూ ప్రజా సమస్యలు తెలుసుకుంటూ ముందుకు సాగామని, ఎస్సీ సబ్ ప్లాన్ నిధులు దారి మళ్లించి రైతులను మోసం చేసి వారు కోలుకోలేని విధంగా నిత్యవసర వస్తువులు, గ్యాస్, పెట్రోల్, డీజిల్, ఇసుక, సిమెంట్, కరెంట్ చార్జీలు, ఆర్టీసీ చార్జీలు పెంచి సామాన్యులపై పెను భారం మోపారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రం అవినీతి కుపంగా మారిందని ఇసుక, మట్టి ఆఖరికి కల్తీ మద్యం అమ్మి ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడటమే కాకుండా వాటి రేట్లు పెంచి కుటుంబాలు రోడ్డున పడే విధంగా దోచుకుంటున్నారని అన్నారు. జ్యోతుల నవీన్ చేపట్టిన యాత్రకు పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యులు నిమ్మకాయల చినరాజప్ప తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వైసీపీ నేతలు అమరావతి రైతులను రెచ్చగొడుతున్నారు

● రైతుల యాత్ర దిగ్విజయంగా పూర్తి కావాలంటూ బుద్ధ నాగజగదీశ్వరరావు ప్రత్యేక పూజలు



అనకాపల్లి (చైతన్యరథం) అక్టోబర్ 7: అమరావతి టు అరసవల్లి అమరావతి రైతులు చేస్తున్న పాదయాత్ర అనకాపల్లి విశాఖ జిల్లాలో కూడా విజయవంతం కావాలని దసరా సందర్భంగా నూకాంబిక అమ్మవారిని వేడుకుంటూ అమరావతి రైతులకు న్యాయం చేయాలని కోరుతూ అమరావతి ఏకైక రాజధానిగా ఉండాలని మాజీ శాసన మండలి సభ్యులు బుద్ధ నాగ జగదీశ్వరరావు శుక్రవారం అమ్మవారి దేవాలయానికి వెళ్లి ఆత్మ శుద్ధితో పూజలు నిర్వహించారు. అమరావతి రైతుల పాదయాత్రకు వస్తున్న స్పందన చూసి ఉత్తరాంధ్ర మంత్రులు, శాసన సభ్యులు, వైసీపీ నాయకులు మూడు రాజధానుల వికేంద్రీకరణపై రౌండ్ టేబుల్ సమావేశాలు నిర్వహించి ప్రజలను రెచ్చగొట్టే విధంగా శాంతిభద్రతలకు విఘాతం కలిగే విధంగా మంత్రులు వ్యాఖ్యలు చేయడం ఫ్లెక్సీలను ఏర్పాటు చేస్తున్నారని జగన్ రెడ్డి మెప్పుకోసం వికృత చేష్టలు చేస్తున్నారని నాగ జగదీష్ చేస్తున్నారని అన్నారు. అమరావతి రైతులు పాదయాత్రలు ఒక పార్టీ రాజకీయ యాత్రగా చూపించేందుకు విశ్వ ప్రయత్నాలు చేస్తున్నారని రియల్ ఎస్టేట్ వ్యాపారాల కోసమే జగన్‌రెడ్డి ప్రభుత్వం మూడున్నర సంవత్సరాలుగా విస్తృత ప్రయత్నాలు చేసినప్పటికీ నిజాలు నిర్భయంగా అటు కోర్టులు తీర్పులు తెలుసుకుంటున్నారు ఇటు ప్రజలు తెలుసుకుంటున్నారని నాగ జగదీష్ వ్యాఖ్యానించారు. ఉత్తరాంధ్రకుఒక్క పరిశ్రమను స్థాపించలేని దద్దమ్మలు జిల్లాలో ఉన్న పంచదార ఫ్యాక్టరీలను కూడా తెరిపించలేక ఆధునికరణ చేయలేక రైతులకు కార్మికులకు చెల్లించవలసిన బకాయిలు కూడా చెల్లించలేని వారు మూడు రాజధానులను నిర్మిస్తానని చెప్పడం సిగ్గుచేటున్నారు. దసరా పండుగ నాడు కూడా ఉద్యోగులకు జీతాలు ఇవ్వలేని జగన్‌రెడ్డి... ఉద్యోగులను పస్తులు ఉంచుతున్నారని, ఇటువంటివారు విశాఖపట్నం పరిపాలన రాజధాని చేస్తామంటే ఉత్తరాంధ్ర ప్రజలు ఇప్పటికే వీరి భూకబ్జాల్ని ప్రజల ఆస్తులను అమ్మి వేయడం ప్రభుత్వ భవనాలను తాకట్టు పెట్టడం గంగవరం పోర్టు ఆదానీ గ్రూపుకి కారు చౌకగా అమ్మి వేయడం విశాఖ స్టీల్ ప్లాంట్‌లో ఉన్న మిగులు భూమి 27 వేల ఎకరాలను కొరియా సంస్థల పోస్కో కంపెనీకి దారాదత్తం చేయడానికి ఢిల్లీలో రహస్య మంతనాలు జరపడం విశాఖ జిల్లా ప్రజలకు తెలుసునని విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ ప్రైవేటకరణ ఆపలేని దద్దమ్మలు మూడు రాజధానులు గురించి మాట్లాడే హక్కు లేదని నాగ జగదీష్ మండిపడ్డారు. రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా ఉన్న జగన్‌రెడ్డి ప్రాంతీయ విద్వేషాలు రెచ్చగొట్టే విధంగా శాసనసభలో ఉత్తరాంధ్ర ప్రజలు చూస్తూ ఊరుకుంటారని వ్యాఖ్యానించడం జగన్ రెడ్డి బాధ్యత రాహిత్యానికి నిదర్శనమని ఆ ప్రాంత ప్రజల్లో భావోద్వాలను రెచ్చగొట్టి రాష్ట్రం తగలబడి పోతుంటే చలికాచుకుంటూ పైశాచికానందం పొందడం జగన్ రెడ్డి లోనే చూస్తున్నామనినాగ జగదీష్ అన్నారు. అమరావతి రాజధాని నిర్మించలేని ముఖ్యమంత్రి కనీసం 34,000 ఎకరాలు ఇచ్చిన రైతులకు పాదయాత్ర చేయడానికి అనుమతి ఇవ్వలేని జగన్‌రెడ్డి తన క్యాబినెట్ మంత్రుల చేత రెచ్చగొట్టే విధంగా ప్రకటన చేయించడం ముఖ్యమంత్రికి పిచ్చి పరాకాష్టకు చేరునట్లు ఉందని నాగ జగదీశ్ వ్యాఖ్యానించారు.

# 2024లో పార్టీ గెలుపే ప్రతి ఒక్కరి లక్ష్యం కావాలి

● పార్టీ శ్రేణులతో జ్యోతుల నెహ్రూ ఆత్మీయ సమావేశం



జగ్గంపేట (చైతన్యరథం) అక్టోబర్ 7: రాబోయే ఎన్నికల్లో పార్టీని అధికారంలోకి తీసుకురావడమే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ పనిచేయాలని శ్రేణులకు టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు జ్యోతుల నెహ్రూ శ్రేణులకు సూచించారు. శుక్రవారం కిర్లంపూడి మండలం సోమరాయణం పేటలో నిర్వహించిన టీడీపీ ఆత్మీయ సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ... జగన్‌రెడ్డి పాలనపై ప్రజలు విసిగిపోయారని, అవినీతి, అరాచకం తప్ప అభివృద్ధి శూన్యమన్నారు. నిత్యావసరల ధల బాదుడు ఒక వైపు, పన్నుల మోత మరోవైపుతో ప్రజల్ని పీక్కుతింటున్నారని అన్నారు. జగన్‌రెడ్డి ప్రజా వ్యతిరేక పాలనపై గ్రామాల్లో ప్రతి ఒక్కరూ చర్చ చేపట్టాలని, ప్రభుత్వ అసమర్థతపై పెద్దఎత్తున ప్రచారం చేయాలని సూచించారు. నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో పార్టీ పిలుపు మేరకు అన్ని కార్యక్రమాలు చేపట్టాలన్నారు. ఓటర్ వేరిఫికేషన్ కార్యక్రమం పెద్దఎత్తున చేపట్టాలని, ఏవిధమైన తప్పులు ఉంటే వెంటనే అధికారుల దృష్టికి తీసుకువెళ్లాలని సూచించారు. వచ్చే ఎన్నికల్లో గెలుపే మన లక్ష్యం కావాలని జ్యోతుల శ్రేణులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వర్సిటీ పేరుమార్పుపై కనిగిరిలో సంతకాల సేకరణ

కనిగిరి (చైతన్యరథం) అక్టోబర్ 7: విజయవాడ హెల్త్ యూనివర్సిటీ పేరు మార్పును వ్యతిరేకిస్తూ కనిగిరిలోని సీ.ఎస్ పురం మండల టీడీపీ శ్రేణులు 8వ రోజు రిలే నిరాహార దీక్ష చేపట్టారు. ఎన్టీఆర్ వర్సిటీ పేరు కొనసాగించాలని డిమాండ్ చేస్తూ సంతకాల సేకరణ చేపట్టారు. ఈ దీక్షకు నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి సంఘీభావం తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... జగన్‌రెడ్డికి అభివృద్ధి చేయడం చేతగాక ప్రతిష్టాత్మకమైన సంస్థలకు పేర్లు మార్చుతూ కాలం గడుపుతున్నారని అన్నారు. వ్యవస్థల మధ్య వ్యక్తుల మధ్య చిచ్చుపెడుతూ రాష్ట్రాన్ని సర్వనాశనం చేస్తున్నారని, ఎన్టీఆర్ పేరు మార్పుదారుణమన్నారు. ఎన్టీఆర్ పేరు తొలగించి జగన్‌రెడ్డి చారిత్రికమైన తప్పుచేశారని, ఎప్పుడో పెట్టిన



పేరును ఇప్పుడు జగన్‌రెడ్డి తొలగించడం దుర్మార్గమన్నారు. తొలగించిన పేరును కొనసాగించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ జోలికొస్తే... వైసీపీ పతనం ఖాయం : బుద్ధ ప్రసాద్

● అవనిగడ్డలో రిలే నిరాహార దీక్ష చేపట్టిన శ్రేణులకు సంఘీభావం

అవనిగడ్డ (చైతన్యరథం) అక్టోబర్ 07: ఎన్టీఆర్ జోలికొస్తే.. వైసీపీ పతనం ఖాయమని మండలి బుద్ధప్రసాద్ వ్యాఖ్యానించారు. శుక్రవారం ఘంటసాల మండల టీడీపీ శ్రేణులు చేపట్టిన రిలే నిరాహార దీక్షకు ఆయన సంఘీభావం తెలిపారు. మొదటిగా ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం బుద్ధ ప్రసాద్ మాట్లాడుతూ... ఎన్టీఆర్ పేరు తొలగించడం అంటే తెలుగు జాతిని అవమానించడమే అన్నారు. సీఎం కక్ష పూరితంగా హెల్త్ వర్సిటీకి ఎన్టీఆర్ పేరు తొలగించడం దుర్మార్గమని అన్నారు. 1986లో ఎన్టీఆర్ ఏర్పాటు చేసిన హెల్త్ వర్సిటీతో వైఎస్‌కు సంబంధం ఏముందని ప్రశ్నించారు. ఈ నిర్ణయం



జగన్ ఉన్మాదానికి నిదర్శనమన్నారు. వైసీపీ ప్రభుత్వానికి ప్రజలు తప్పక గుణపాఠం చెబుతారని అన్నారు. ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని ప్రజానీకం చూస్తు ఊరుకోదని, వారి ఆగ్రహావేశాల్లో వైసీపీ ప్రభుత్వం కొట్టుకుపోతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ శ్రేణులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# గూడూరి ఎరిక్షన్‌బాబు ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్ష

యర్రగొండపాలెం (చైతన్యరథం)అక్టోబర్ 7: హెల్త్ యూనివర్సిటీ ఎన్టీఆర్ పేరు మార్చి వైయస్సార్ పేరు పెట్టాలనుకోవడం నీచమైన చర్యని యర్రగొండపాలెం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు అన్నారు. యూనివర్సిటీకి ఎన్టీఆర్ పేరు మార్పుకు నిరసనగా దోర్నాల మండల తెలుగుదేశం పార్టీ అధ్వర్యంలో 3వ రోజు దోర్నాల పట్టణంలోని నటరాజ్ సెంటర్ నందు నిరసన దీక్ష కార్యక్రమం చేపట్టారు. హెల్త్ యూనివర్సిటీకి ఎన్టీఆర్ పేరు మార్పు నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు.




# ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం విగ్రహాన్ని పునరుద్ధరించాలి

● గుంటూరులో టీడీపీ శ్రేణుల ఆందోళన




గుంటూరు (చైతన్యరథం) అక్టోబర్ 7: ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం విగ్రహాన్ని ప్రభుత్వమే పునరుద్ధరించాలని గుంటూరులో టీడీపీ శ్రేణులు ఆందోళన నిర్వహించారు. గుంటూరు మదర్ థెరిస్సా సెంటరులో బాలసుబ్రహ్మణ్యం విగ్రహం ఏర్పాటుకు అనుమతి లేదంటూ తొలగించి.. మరుగుదొడ్డి వద్ద పెట్టడం ఆ మహనీయుడిని ఘోరంగా అవమానించడం కాదా? అని ప్రశ్నించారు. బడుగు వర్గాల కోసం పాటుపడిన బీపీ మండల్ విగ్రహాన్ని కూడా ఇలాగే తొలగించారు. జగన్‌రెడ్డి ప్రభుత్వం సంగీతాభిమానులు, కళాకారుల హృదయాల్ని గాయపరిచేలా వ్యవహరిస్తోందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా వేలకొద్దీ ఏర్పాటు చేసిన రాజశేఖరరెడ్డి విగ్రహాలన్నింటికీ అనుమతులు ఉన్నాయా? అని వారు ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో గుంటూరు తూర్పు నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ మహ్మద్ నసీర్ అహ్మద్, పశ్చిమ నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ కోవెలమూడి రవీంద్ర, డివిజన్ల అధ్యక్షులు, కార్పొరేటర్లు, అనుబంధ విభాగ నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ కష్టపడి పనిచేయాలి : దేవినేని ఉమా



మైలవరం (చైతన్యరథం) అక్టోబర్ 7: వచ్చే ఎన్నికల్లో గెలుపు కోసం అధినేత చంద్రబాబునాయుడు పక్కా ప్రణాళిక రచించారని... అందులో భాగమే క్లస్టర్, యూనిట్ ఇన్‌ఛార్జీల నియామకం చేపట్టడం జరిగిందని, ఒక్కో క్లస్టర్‌కు ఒక్కో ఇన్‌చార్జి ఉండాలని టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు శ్రేణులకు సూచించారు. శుక్రవారం ఆత్మీ సమావేశం కార్యక్రమంలో భాగంగా జి.కొండూరు మండలం, వెంకటాపురం గ్రామంలో కార్యకర్తలతో దేవినేని ఉమా సమావేశం నిర్వహించారు. టీడీపీ గెలుపుతో పాటు చంద్రబాబునాయుడును మళ్లీ ముఖ్యమంత్రిగా చేసేవరకు ప్రతి ఒక్కరూ కష్టపడి పనిచేయాలని సూచించారు. వైసీపీ పాలనపై సొంత పార్టీ నేతలు మొదలుకుని, సామాన్యులు, ఉద్యోగులు, రైతులు తీవ్ర అసంతృప్తితో ఉన్నారన్నారు. పదవులు శాశ్వతం కాదని, పార్టీ అభ్యర్థి గెలుపునకు కృషిచేయాలన్నారు. పార్టీలో చిన్న చిన్న విభేదాలుంటే పక్కనపెట్టి అందరం ఐకమత్యంగా పార్టీ గెలుపునకు కృషిచేయాలన్నారు. పార్టీ సభ్యత్వాన్ని వేగవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## అమరావతి పాదయాత్ర రైతులకు ఉచిత మందుల పంపిణీ

**● భీమవరంలో కొనసాగుతున్న రైతుల మహాపాదయాత్ర**



**భీమవరం (చైతన్యరథం) అక్టోబర్ 7:** అమరావతి నుండి ఆరసవల్లి వరకు పాదయాత్రలో పాల్గొంటున్న రైతులు, వారి సహాయ సిబ్బంది కోసం తాడేపల్లిగూడెంకు చెందిన మాజీ కౌన్సిలర్ చలంచర్ల మురళీ ఉచితంగా మందులను పశ్చిమగోదావరి జిల్లా తెలుగురైతు అధ్యక్షుడు పాతూరి రామ్ ప్రసాద్ చౌదరి చేతుల మీదగా అమరావతి జేఏసీ నాయకురాలు రావిపాటి శైలజకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉండి మాజీ శాసనసభ్యులు వేటకూరి శివరామరాజు, తెలుగురైతు నాయకులు పీతల సత్యనారాయణ, కొండపల్లి చినశ్రీను, నెక్కలపూడి రాజు, అచ్యుత సత్యనారాయణ పాల్గొన్నారు. తొలుత తెలుగురైతు నాయకులు పెదమిరం వద్ద గల ఎన్టీఆర్ విగ్రహన్నికి ఆకుపచ్చ రైతు కండువా వేసి నివాళులు అర్పించి అమరావతి రైతులకు సంఘీభావం తెలిపారు. జిల్లా అధ్యక్షురాలు తోట సీతారామలక్ష్మి, ఉండి శాసనసభ్యులు మంతెన రామరాజులతో కలిసి పాదయాత్రలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో తమ్మినీడి నాగేశ్వరరావు, పాలా శ్రీరామదాను, వెలగల బుల్లిరామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## జగన్ పాలనలో ఏం కొనేటట్టు లేదు : గౌతు శిరీష




**శ్రీకాకుళం (చైతన్యరథం) అక్టోబర్ 7:** జగన్‌రెడ్డి పాలనలో ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని, నిత్యావసరాల ధరలు భారీగా పెరగడంతో ఏం కొనేటట్టు లేదని గౌతు శిరీష వ్యాఖ్యానించారు. శుక్రవారం మందస మండలం, హంసరాలి గ్రామ పంచాయితీలో నిర్వహించిన బాదుడే బాదుడు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ప్రభుత్వ వైఫల్యాలను ఎండగుడూ రూపొందించిన కరపత్రాలను ఆమె పంపిణీ చేశారు. జగన్‌రెడ్డి ప్రభుత్వానికి రాబోయే రోజుల్లో ప్రజలే గుణపాఠం చెబుతారని అన్నారు.

## ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం విగ్రహం తొలగింపు అమానుషం

**● విజయవాడలో టీడీపీ శ్రేణుల మండిపాటు**



**విజయవాడ (చైతన్యరథం) అక్టోబర్ 7:** ఎస్పీ బాల సుబ్రహ్మణ్యం విగ్రహం తొలగింపు అమానుషమని రాష్ట్ర బ్రాహ్మణ సంఘాల నాయకుడు కే.ఎస్.ఆర్ శర్మ వ్యాఖ్యానించారు. శుక్రవారం విజయవాడలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ... ప్రపంచ ప్రఖ్యాత గాయకుడు దేశం గర్వించ దగ్గ ముద్దుబిడ్డ ఎస్పీ బాలసుబ్రహ్మణ్యంనీ గుంటూరులో అనుమతి లేదని ఆ మహానుభావుడి విగ్రహం తొలగించి పబ్లిక్ టాయిలెట్ల పక్కన పడేయటం దారుణమన్నారు. రాష్ట్రంలో కొన్ని వేల సంఖ్యల్లో ఉన్న రాజశేఖర్ రెడ్డి విగ్రహాలు అనుమతులు లేకుండా రోడ్ల మధ్యలో నిర్మించలేదా? అని ప్రశ్నించారు. ఎన్టీఆర్ జిల్లా టీడీపీ అధికార ప్రతినిధి బెవర సాయి సుధాకర్ మాట్లాడుతూ రాజకీయాలకు సంబంధం లేని వ్యక్తి ఎస్పీ బాలు అని, పద్మశ్రీ, పద్మభూషణ్, పద్మ విభూషణ్‌లతో పాటు 25 నంది అవార్డులు అందుకున్న మహెూన్నత వ్యక్తిని ఈ ప్రభుత్వం అవమానించడం దురదృష్టకరమన్నారు. ఎస్పీ బాలు గారి విగ్రహాన్ని తిరిగి ప్రతిష్టించి కళాకారులకు, బాలు అభిమానులకు ప్రభుత్వం వెంటనే క్షమాపణ చెప్పాలని జిల్లా టీడీపీ కార్యదర్శి పల్లంటి గంగాధర్ డిమాండ్ చేశారు. యన్టీఆర్ జిల్లా మైనారిటీ సెల్ అధికార ప్రతినిధి సయ్యద్ కరిముల్లా మాట్లాడుతూ ఈ ప్రభుత్వం ఎన్టీఆర్ యూనివర్సిటీ పేరు మార్చటం, ఎస్పీ బాలు విగ్రహాన్ని తొలగించి కళాకారులను అవమానిస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బిసి సెల్ కార్యనిర్వాహక కార్యదర్శి బూర కనకారావు తదితరులు పాల్గొన్నారు.

## భూమిరెడ్డి రాంగోపాల్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించండి

**● పట్టభద్రులు తప్పని సరిగా ఓటు నమోదు చేసుకోవాలి : భూపేష్‌రెడ్డి**



**జమ్మలమడుగు (చైతన్యరథం) అక్టోబర్ 7:** పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల టీడీపీ అభ్యర్థి భూమిరెడ్డి రాంగోపాల్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరుతూ శుక్రవారం జమ్మలమడుగు నగరంలో నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ చదిపిరాళ్ల భూపేష్‌రెడ్డి పర్యటించారు. నగర పంచాయతీ పరిధిలోని జీవిత భీమా సంస్థ (ఎల్ఐసీ) కార్యాలయ ఉద్యోగులు వెంటనే పట్టభద్రుల ఎన్నికకు ఓటు నమోదు చేసుకోవాలని సూచించారు. అనంతరం పట్టణంలో పర్యటించి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... 2019 అక్టోబర్ మాసానికి డిగ్రీ, ఇంజనీరింగ్, డిగ్రీకి సమానమైన డిప్లొమా, ఓపెన్ డిగ్రీ,ఎంబీబియస్, అగ్రికల్చర్, ఆయుర్వేదిక్, పూర్తి చేసినవారు వెంటనే ఓటును నమోదు చేయించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి జంబాపురం రమణారెడ్డి, నాగేశ్వర్‌రెడ్డి, నవీన్ రాయల్, నాగరాజ్ యాదవ్, ఐయల్ చిన్నా, రామాంజినేయరెడ్డి, చంద్ర శేఖర్‌రెడ్డి, జింకల బాషా, రాజారెడ్డి, సుబ్బరాజా, సురేంద్రరెడ్డి, రంగనాథ్, మల్లేష్ నాయక్, ఉపేంద్ర, వెంకటేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## జగన్‌రెడ్డి ప్రభుత్వానికి ప్రజలు బుద్ధి చెప్పడం ఖాయం

**● మార్కాపురంలో టీడీపీ నేత కందుల నారాయణరెడ్డి ఆధ్వర్యంలో బూత్ కమిటీల సమావేశం**



**మార్కాపురం (చైతన్యరథం) అక్టోబర్ 7:** ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ పేరు మార్చి సీఎం జగన్ తన తండ్రి పేరు హెల్త్ యూనివర్సిటీకి పెట్టడం ఎంత వరకు సమంజసమని నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ కందుల నారాయణరెడ్డి ప్రశ్నించారు. నాడు టీడీపీ ప్రభుత్వం వైఎస్ఆర్ కడప జిల్లాకు వైఎస్ పేరు తొలగించలేదని, యథాతథంగా కొనసాగించామన్నారు. ఎన్టీఆర్ పేరు మార్పును రాష్ట్రంలోని అన్ని వర్గాల వారు వ్యతిరేకించినా జగన్ ప్రభుత్వం సిగ్గు లేకుండా వ్యవహరిస్తోందన్నారు. శుక్రవారం మార్కాపురం పట్టణంలోని జవహర్‌నగర్ తుర్లపాడు మండల బూత్ కమిటీల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కందుల నారాయణరెడ్డి మాట్లాడుతూ... ఎన్నికల ముందు ప్రకటించిన మద్య నిషేధం ఇప్పుడేమైందని, మద్యం ఆదాయం లేకుండా ఈ ప్రభుత్వం ఒక్క రోజు నడిచే పరిస్థితి లేదన్నారు. ఎన్నికల ముందు పెన్షన్ 3000 ఇస్తామని, హామీ ఇచ్చిన జగన్‌రెడ్డి.. ఇప్పుడేందుకు ఆ హామీని నిలబెట్టుకోలేదని ప్రశ్నించారు. దుల్హన్ పథకం మూడున్నర సంవత్సరాలుగా రద్దు చేసిన ప్రభుత్వం ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని, వధూవరులు కచ్చితంగా 10వ తరగతి పాస్ కావాలనే నిబంధనలు పెట్టడం దుర్మార్గమన్నారు. టీడీపీ హయాంలో ఇచ్చిన బీసీ, ఎస్టీ,ఎస్సీ రుణాలు ఇవ్వకుండా జగన్‌రెడ్డి ప్రజల్ని మోసం చేస్తున్నారని అన్నారు. ఎన్నికలు ఎప్పుడోస్తాయోనని ప్రజలు ఎదురు చూస్తున్నారని, త్వరలోనే ఈ ప్రభుత్వానికి బుద్ధి చెబుతారని తెలియజేశారు. ప్రతి బూత్ కి ఒక బ్లాక్ ను తక్షణమే నియమించాలి సూచించారు. బూత్ కమిటీ సభ్యులు ఓటర్ వెరిఫికేషన్, కొత్త ఓట్లను చేర్పడం త్వరతగతిన పూర్తి చేయాలని సూచించారు. ప్రతి తెలుగుదేశం సభ్యులు సభ్యత్వ నమోదు చేయించుకోవాలని సూచించారు.

# ఆంధ్రుల ఆత్మగౌరవాన్ని దెబ్బతీయడమే

● ఆమదాలవలసలో టీడీపీ శ్రేణుల రిలే నిరాహార దీక్ష



ఆమదాలవలస (చైతన్యరథం) అక్టోబర్ 7: ఆంధ్రుల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసిన ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ పేరు మార్చడమంటే ఆంధ్రుల ఆత్మగౌరవాన్ని దెబ్బతీయడమేనని టీడీపీ సీనియర్ నేత, మాజీ ఎమ్మెల్యే కూన రవికుమార్ ఆగ్రహం వ్యక్తం చేశారు. శ్రీకాకుళం జిల్లా ఆమదాలవలసలో టీడీపీ శ్రేణులు చేపట్టిన రిలే నిరాహార దీక్షకు ఆయన సంఘీభావం తెలిపారు. అనంతరం కూన రవి కుమార్ మాట్లాడుతూ... సీఎం జగన్ ఎన్టీఆర్ యూనివర్సిటీ పేరును మార్చి తన తండ్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి పేరు పెట్టడం దుర్మార్గమన్నారు. దేశ విదేశాల్లో ఎన్టీఆర్ శత జయంతి ఉత్సవాలు జరుపుకుంటున్న సందర్భంలో ఇలాంటి నిర్ణయం తీసుకున్న రాష్ట్ర ప్రభుత్వం తగిన మూల్యం చెల్లించక తప్పదని అన్నారు. ఎన్టీఆర్ వైద్య విశ్వ విద్యాలయం పేరును కుట్రపూరితంగా తొలగించడాన్ని ఖండిస్తున్నామన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ఈ విషయంలో వెనక్కు తగ్గి ఎన్టీఆర్ పేరు వర్సిటీకి కొనసాగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బూర్జ మండల టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఉపాధి కల్పనలో వైసీపీ ప్రభుత్వం విఫలం

● పట్టభద్రులంతా జగన్‌రెడ్డికి బుద్ధి చెప్పాలి: సోమిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి



నర్వేపల్లి (చైతన్యరథం) అక్టోబర్ 7: రాష్ట్రంలోని యువతకు ఉపాధి కల్పించడంలో వైసీపీ పూర్తిగా విఫలమైందని, నిరుద్యోగులను నిండా ముంచిన జగన్‌కు రాష్ట్రాన్ని పరిపాలించే అర్హత లేదని నియోజకవర్గ సమన్వయకర్త సోమిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి వ్యాఖ్యానించారు. నిరుద్యోగులను మోసం చేసిన జగన్‌రెడ్డికి బుద్ధి చెప్పేందుకు పట్టభద్రుల ఎన్నికలు ఒక మంచి అవకాశమని ప్రతి ఒక్కరూ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఓటు వేయాలని కోరారు. శుక్రవారం మనుబోలు, వెంకటాచలంలో నిర్వహించిన సమావేశంలో సోమిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... చంద్రబాబు నాయుడి ప్రభుత్వంలో ఏపీ ఉపాధి కల్పనలో రోల్ మోడల్‌గా నిలిచిందని, ప్రత్యేకంగా నెల్లూరు జిల్లాను పారిశ్రామికంగా ఎంతో అభివృద్ధి చేసి వేలాదిమందికి ఉపాధి మార్గం చూపడం జరిగిందన్నారు. నారా లోకేష్ ఐటీ మంత్రిగా ఎన్నో కంపెనీలు రాష్ట్రానికి తీసుకొచ్చి లక్షలాది ఉద్యోగాలు కల్పించాలని అన్నారు. జగన్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక యువతకు ఉపాధి, ఉద్యోగాలు లేక నిరుద్యోగులు ఇతర ప్రాంతాలకు వలస పోతున్నారని అన్నారు. ఎమ్మెల్యేలు ప్రజాప్రయోజనాలు గాలికొదిలేసి ప్రజల్ని దోచుకుంటున్నారని అన్నారు. ఈ అరాచక వైసీపీ ప్రభుత్వానికి పాలకులకు బుద్ధి చెప్పేందుకు చదువుకున్న యువత ముందుకు రావాలని, అర్హులైన ప్రతిఒక్కరూ తమ ఓటను నమోదు చేయించుకోవాలని సోమిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి సూచించారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# భూ అక్రమాలను అడ్డుకోండి



అమరావతి (చైతన్యరథం) n¿Ã¼sY6: వైసీపీ పాలనలో భూ అక్రమాలు రోజు రోజుకు పెరిగిపోతున్నాయని టీడీపీ శ్రేణులు ఆవేదన వ్యక్తం చేశారు. పోలవరం నియోజకవర్గం అల్లంచర్ల రాజుపాలెం గ్రామానికి చెందిన భూములను స్థానిక వైసీపీ నాయకులు అన్యాక్రంతం చేస్తున్నారని నియోజకవర్గ టీడీపీ నేతలు అధినేత చంద్రబాబు దృష్టికి తీసుకొచ్చారు. వైసీపీ నాయకుల చెర నుంచి భూములను కాపాడాలని వారు చంద్రబాబుకు విన్నవించారు. ఏలూరు జిల్లా అధ్యక్షులు గన్ని వీరాంజనేయులు, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ కోఠారు దొరబాబు, చింతలపూడి మాజీ ఎమ్మెల్యే ఘంటా మురళీ రామకృష్ణ, టీ నర్సాపురం మండల నాయకులు భూ అక్రమాలకు సంబంధించి పత్రాలు చంద్రబాబుకు అందజేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం కన్వీనర్ బొరగం శ్రీనివాసులు, రాష్ట్ర కార్యదర్శి జయవరపు శ్రీరామ్మూర్తి, మండల పార్టీ అధ్యక్షులు నాయుడు రామకృష్ణారావుగౌడ్, బొంతు సత్యనారాయణ, అల్లంచర్ల రాజుపాలెం సర్పంచ్ నార్ని వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి చేయలేని ప్రభుత్వం అవసరమా?

● రోడ్లు ఇంత అధ్వాన్నంగా ఏ ప్రభుత్వంలో లేవు : తిక్కారెడ్డి



మంత్రాలయం (చైతన్యరథం) అక్టోబర్ 7: రాష్ట్రాన్ని అభివృద్ధి చేయడంలో వైసీపీ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, రాష్ట్రంలోని రోడ్లు పరిస్థితి మరింత అధ్వానంగా తయారైయ్యాయని మంత్రాలయం నియోజకవర్గం టీడీపీ ఇన్‌ఛార్జ్ పాలకుర్తి తిక్కారెడ్డి వ్యాఖ్యానించారు. శుక్రవారం పెద్ద కడుబూరులోని ఆదోని టు పెద్ద కడుబూరు రోడ్డును మండల కన్వీనర్ బసలదొడ్డి ఈరన్న అధ్యక్షతన పరిశీలించారు. రోడ్డుపై నిలిచిన గుంతలలో తెలుగు రైతు రాష్ట్ర అధికార ప్రతినిధి నరవ రమకాంత్‌రెడ్డితో కలిసి చేపలు పడుతూ నిరసన వ్యక్తం చేశారు. జగన్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, రాబోయే రోజుల్లో టీడీపీ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. ప్రజలను మోసము చేసి గెలిచి వైసీపీ ప్రభుత్వం చేసింది ఏమి లేదని, కాబట్టే వైసీపీని వీడి అనేక మంది నేడు టీడీపీలో చేరుతున్నారని అన్నారు. పార్టీలో చేరిన వారికి తెలుగు రైతు రాష్ట్ర అధికార ప్రతినిధి నరవ రమకాంత్‌రెడ్డితో కలిసి మండల కన్వీనర్ బసలదొడ్డి ఈరన్న టీడీపీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. రాబోయే రోజుల్లో పెద్ద కడుబూరు మండలం నుండి అత్యధిక మెజారిటీతో పాలకుర్తి తిక్కారెడ్డిని గెలిపిస్తామని వారు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కోశి ఈరన్న, కురువ భీరలింగ, కురువ లక్ష్మన్న, కురువ నాగరాజు, వడ్డే ఈరన్న, కె.వీరేష్, కురువ రామాంజిని, తలకప్ప బజారి, తెలుగు తిప్పన్న, వడ్డే యల్లప్ప, కురువ లింగన్న, పోతురాజు అయ్యప్ప, తదితరులు పాల్గొన్నారు.

# కురుపాంలో టీడీపీ శ్రేణుల రిలే నిరాహార దీక్ష

● ఎన్టీఆర్ పేరు కొనసాగించాలని డిమాండ్




కురుపాం (చైతన్యరథం) అక్టోబర్ 7: ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ పేరు మార్పును వ్యతిరేకిస్తూ కురుపాం నియోజకవర్గం ఇన్‌ఛార్జ్ తోయ్యక జగదీశ్వరి ఆధ్వర్యంలో టీడీపీ శ్రేణులు రిలే నిరాహార దీక్ష చేపట్టారు. శుక్రవారం కొమరాడ మండల కేంద్రంలో నిర్వహించిన నిరసన దీక్షకు పలువురు టీడీపీ శ్రేణులు సంఘీభావం తెలిపారు. యూనివర్సిటీకి సంబంధం లేని రాజశేఖర్‌రెడ్డికి వర్సిటీ పేరు ఏవిధంగా పెడతారని మండిపడ్డారు. వర్సిటీకి ఎన్టీఆర్ పేరు కొనసాగించే వరకు తమ పోరాటం ఆగదని, ప్రభుత్వం వెంటనే తన నిర్ణయాన్ని వెనక్కు తీసుకోవాలని జగదీశ్వరి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పలవురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మాహారాజా జిల్లా ఆస్పత్రి పేరు మార్పుపై టీడీపీ ఆందోళన




విజయనగరం (చైతన్యరథం) అక్టోబర్ 7: గత నెలలో ఎన్టీఆర్ వైద్య విశ్వవిద్యాలయం పేరు మార్పు, మొన్నటికి మొన్న గుంటూరులో గానగంధర్వుడు ఎస్పీ బాలసుబ్రమణ్యం విగ్రహానికి అవమానం... నేడు విజయనగరం రాజుల దాతృత్వంతో ఏర్పాటైన జిల్లా ఆసుపత్రి పేరు తొలగింపు. ఇలా వైసీపీ ప్రభుత్వ హయాంలో మహనీయులకు అవమానాల పరంపర కొనసాగుతూనే ఉంది. మహారాజా జిల్లా వైద్యశాలగా ఉన్న విజయనగరం ప్రభుత్వ ఆసుపత్రి పేరుని.... రాత్రికి రాత్రే ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి-జీజీహెచ్‌గా మార్చేశారు. కొత్త బోర్డును చూసిన రోగులు, విజయనగరం వాసులు నిర్ఘాంతపోయారు. మహారాజా జిల్లా ఆస్పత్రి పేరు మార్పుపై తెలుగుదేశం నేతలు భగ్గుమన్నారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఆసుపత్రి ఎదుట ఆందోళనకు దిగారు. ఎంతో చరిత్ర ఉన్న ఆస్పత్రి పేరు మార్చడం ఏంటని తెలుగుదేశం నేతలు మండిపడ్డారు. ప్రజాప్రయోజన కార్యక్రమాలు చేపట్టిన విజయనగరం రాజుల పేర్లు తొలగించడం హేయమైన చర్య అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు.

# ఏపి రోడ్లపై "బాతు-బచ్చా" పథకం..






బాతులు జలకాలాడుతున్న ఈ ప్రదేశం చెరువేమీ కాదు. తెలంగాణ- ఏపీని కలిపే జాతీయ రహదారి. ఏలూరు జిల్లా జీలుగుమిల్లి శివారు తాటియాకులగూడెం జాతీయ రహదారిపై వర్షాలకు పెద్దపెద్ద గోతులు ఏర్పడ్డాయి. ఈ గోతుల్లోకి వాన నీరు చేరడంతో బాతులు వాటిలో జలకాలాడుతున్నాయి. - జీలుగుమిల్లి

## ఏలూరు జిల్లా జీలుగుమిల్లి రహదారిపై, పెద్దపెద్ద గోతులు ఏర్పడగా, సేద తీరుతున్న బాతులు



## ముసళ్ళు, పాములు రాక ముందే రోడ్లు వేయండయ్యా


ఇంకెంతమందిని అవమానిస్తారు?
మొన్న ఎన్టీఆర్
నిన్న బి.పి. మండల్
ఈరోజు ఎస్పీ బాలు..
Appireddy assured that all efforts would be made to install BP Mandal's statue in the city as early as possible. MLC Janga Krishna Murthy also spoke
Steps will be taken to install BP Mandal statue: Appireddy
PNS ■ GUNTUR
YSRCP State general secretary and MLC Lella Appireddy has said that steps will be taken to install the statue of BP Mandal who played a vital role to provide reservations to the Backward Classes.
మహామేత విగ్రహాలకు లేని అభ్యంతరాలు
మహానుభావుల విగ్రహాలకు మాత్రమే ఎందుకు?


అమరావతిలో దొంగలు పడ్డారు
మొన్న
రోడ్డు తవ్వి ఇసుక, కంకర దోపిడీ
రాయపూడి ఎత్తిపోతల
పైపులు చోరీ
యథేచ్ఛగా తవ్వి.. ట్రాక్టర్లలో తరలింపు
నిన్న
ఇనుము దోపిడీ
నేడు
పైపుల దోపిడీ